



దేవుళ్లకు..సెలవొచ్చింది!

నిడదవోలు, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : దేవుళ్లకు సెలవొచ్చింది. ఆదివారం రాత్రి చంద్రగ్రహణం కారణంగా జిల్లా వ్యాప్తంగా ఆలయాలను మూసివేశారు. నిడదవోలు కోటసత్తెమ్మ, బిక్కవోలు లక్ష్మీ గణపతి, త్రిలింగక్షేత్రం, రాజమహేంద్రవరంలోని ఆలయాలు మూతపడ్డాయి. ఆదివారం సాయంత్రం 4 గంటల నుంచే జిల్లాలోని ఆలయాల తలుపులకు తాళాలు వేశారు. తిరిగి 8వ తేదీ సోమవారం సంప్రోక్షణ అనంతరం ఆల యా లు తెరుచుకోనున్నాయి.కోట సత్తెమ్మ ఆల యంలో ఉదయం 8 గంటల నుంచి అమ్మ వారిని భక్తులు దర్శించుకోవచ్చునని ఈవో వి.హరి సూర్య ప్రకాష్ తెలిపారు.

ఉంటామయ్యా..గణేశా!





భక్తజనం గణపయ్యకు ఘనంగా వీడుకోలు పలికారు.. 12 రోజుల పాటు గణేశుడి విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు.. ఆదివారం రాత్రి చంద్రగ్రహణం కావడంతో ఉదయం నుంచి గణపయ్యలు నిమజ్జనానికి గోదారికి తరలివచ్చారు..రాజమండ్రిలోని కుమారి ఘాట్ వద్ద బైబై గణేశా అంటూ సాగనంపారు. - ఫొటోగ్రాఫర్, రాజమహేంద్రవరం



చెత్త తింటున్న ఆవు

రోడ్డు పక్కన సేదతీరుతున్న ఆవులు

గో..వేదన!

మూగజీవమా.. నీకు దిక్కెవరమ్మా..

ఆవూ.. సంరక్షణ కరువు

గోవులను ఇష్టానుసారం రోడ్లపై వదిలేస్తు న్నారు. జంతు సంరక్షణ చట్టాలు ఉన్నప్పటికీ ఆ మూగజీవాలకు అక్కరకు రావడం లేదు. ప్రభు త్వ గోశాల ఉన్నా.. నిధులు ఉన్నా.. గోశాలలపై ఆదాయం సమకూరుతున్నా రోడ్లపై సంచరి స్తున్న గోవులను పట్టించుకునే నాథులే కరువయ్యారు.గతంలో నగర పాలక సంస్థ, పోలీసులు సమన్వయంతో చర్యలు తీసుకున్నారు. పోలీ సు లు యజమానులపై కేసులు నమోదు చేసే వారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రైవేటు సంస్థలు గోశాలలు నిర్వహించేవి. కార్పొరేషన్ గోశాల ఏమైందో తెలియదు. దీంతో రోడ్లపై గోవులు జనాలకు ఇబ్బందిగా పరిణమించాయి. రోడ్లపై గోవులు వదలడం, సంరక్షణ చూడక పోవడం నేరమని కొద్ది రోజుల క్రితం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత సైతం హెచ్చరించడం గమ నార్హం. అయినా యంత్రాంగంలో చలనం లేదు. ఇకనైనా జిల్లా కలెక్టర్ ప్రశాంతి గోవేదనపై దృష్టి సారించాల్సి ఉంది.

- జిల్లా వ్యాప్తంగా రోడ్లపైనే గోవులు
- నిరుపయోగంగా గోశాలలు
- ప్రమాదాలకు గురవుతున్న ఆవులు
- వధశాలలకు తరలించడానికే వదిలేస్తున్నారు
- పెద్ద ఎత్తున సాగుతున్న అక్రమ వ్యాపారం
- పట్టని అధికారులు..దృష్టి పెట్టని కలెక్టరమ్మ

గోదావరి జిల్లా అంటే.. మూగ జీవాలను ఎం తో ప్రేమగా చూసుకుంటారు.. అటువంటి జిల్లా లో ప్రస్తుతం గోవులను చూస్తుంటే గోమాతకు ఇంతటి దుస్థితా అనేలా పరిస్థితి మారింది.. ఇటీవల దివాన్‌చెరువు జాతీయ రహదారిపై జరిగిన వరుస ప్రమాదాల్లో మూడు గోవులు మృత్యువాతపడ్డాయి. ధవళేశ్వరం వద్ద జరిగిన ప్రమాదంలో ఒక గోవు మృతిచెందింది. అయినా కనీసం చర్యలు లేవు. నేటికీ గోవులు రోడ్లపైనే తిరుగుతున్నాయి.సాంస్కృతిక రాజధానిగా పేరు గాంచిన రాజమహేంద్రవరంలో రోడ్లపై ఆక లికి అలమటిస్తూ సంచరిస్తున్నాయి. కాగితాలు, ప్లాస్టిక్ కవర్లు తిని కాలం వెళ్లదీస్తున్నాయి.. జిల్లాలో గోశాలలపై కలెక్టర్ ప్రశాంతి దృష్టి సారించి గోవులను సంరక్షించాల్సి ఉంది.

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

గోవుల ఆలనా పాలనా కరువవుతోంది.. వేలాది గోవులు ఆకలితో అలమటిస్తూ అంబా అం టూ రోడ్ల పక్కన సంచరిస్తున్నాయి.. ఎక్కడి నుంచి వస్తాయో ఎలా వస్తాయో తెలియదు.. జిల్లా వ్యాప్తంగా రాజమహేంద్రవరం, కొవ్వూరు, నిడదవోలు పట్టణాలతో పాటు ధవళేశ్వరం, అనపర్తి, దివాన్‌చెరువు, గోకవరం, నల్లజర్ల తదితర ప్రాంతాల్లోనూ రోడ్లపై గోవుల సంచారం అధికంగా ఉంటుంది. అయినా పట్టించుకునే వారే కరువవుతున్నారు. ఆలయంలో గోవులు కనిపిస్తే పూజిస్తారు. అదే గోవు రోడ్లపై కనిపించడంతో దేవతా స్వరూపం అని మరచి ఛీదరించుకుంటున్నారు..జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ గోశాలలు ఉన్నా వాటిని పట్టించుకునే వారే కరువయ్యారు. దృష్టి సారించాల్సిన పశు సంవర్ధక శాఖాధికారులు ఏం పట్టనట్టు కళ్లు మూసుకుంటున్నారు.

ఏం జరుగుతోంది!

ఆవులను అక్రమ వధకు తరలించే కేంద్రంగా జిల్లా మారుతోందనే వాదన వినవస్తోంది. గోకవరం, ద్వారపూడి తదితర చోట్ల వారాంతపు సంతలు జరుగుతుంటాయి. అక్కడికి గోవులను తీసుకొచ్చి విక్రయిస్తారు. ఒట్టిపోయిన వాటితో పాటు మామూలు వాటిని తీసుకొస్తున్నారు. ఆ సంతల్లో కొనుగోలు చేస్తున్న వాళ్లు పట్టణాలకు తరలిస్తున్నారు. గ్రామాల్లో అయితే ఒక్క కొత్త గోవు కనబడినా ఆరా తీస్తారు. దాంతో అనుమానులు తెలిసిపోతాయి. అందువల్ల రాజమహేంద్రవరం వంటి ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఒకే చోట ఎక్కువ సంఖ్యలో గోవులు ఉంటే స్థానికుల ద్వారా సమాచారం బయటకు వెళుతుందని వాటిని రోడ్లపై వదిలేస్తున్నారు. సమయం వచ్చినప్పుడు వాటి వధకు తరలిస్తున్నారు. నగరం, పట్టణాల్లోనూ వధలు జరుగుతున్నాయని ఆదివారం ఎక్కువగా ఉంటోందని చెబుతున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా పెంపుడు గోవులనే భావన కలగడం కోసం మెడలో నల్లతాళ్లు, పూసల తాళ్లు కడుతున్నారు. రోడ్లపై ఒక్క గేదె కనిపించదు, గోవులు మాత్రం పదుల సంఖ్యలో పగలూ రాత్రి తేడా లేకుండా సంచరిస్తూనే ఉంటున్నాయి.దీనికి కారణం ఏమిటో లాజిక్‌గా ఆలోచిస్తే ఇట్టే అర్థమవుతుంది.

విచ్చలవిడిగా గోవధశాలలు..

జిల్లాలో గోవధ శాలలు విచ్చలవిడిగా ఉన్నా యి. వాటిపై గతంలో దాడులు జరిగిన ఘట నలు ఉన్నాయి. రాజమహేంద్రవరం, దేవరపల్లి, ధవళేశ్వరం, నిడదవోలు, కొవ్వూరు తదితర ప్రాంతాల్లో గోవధశాలలు ఉన్నాయి. గతంలో ధవళేశ్వరంలో ఉన్న గోవధశాలపై అధికారులు దాడులు చేశారు. ఆ తరువాత ఆ కేసు ఏమైందో తెలియదు. దేవరపల్లిలోనూ ఇదే పరి స్థితి ఉంది. జిల్లా వ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో గోవధశాలలు వెలి శాయి.అధికారుల అలక్ష్యంతో పలువురు ఉపాధి మార్గంగా ఎంచుకుంటున్నారు.



రాజమహేంద్రవరంలో గాయాలపాలైన ఆవు

రాజమండ్రి తూర్పు రైల్వే స్టేషన్ రోడ్‌లో అర్థరాత్రి రోడ్డుకు అడ్డంగా ఉన్న ఆవులు

ప్రమాదాల బారిన..

రాజమహేంద్రవరం, గోకవరం, నిడదవోలు, కొవ్వూరు, రాజానగరం, అనపర్తి, నల్లజర్ల ప్రాంతం ఏదైనా రోడ్లపై గోవుల్లేని ఊరు లేదంటే అతిశయోక్తికాదేమో..గోవులు రోడ్లపై సంచరిస్తూ వాహనదారులకు ఇబ్బందిగా పరిణమిస్తున్నాయి. గోవులను తప్పించే క్రమంలో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. హైవేపైకి వెళుతున్న గోవులను లారీల వంటి వాహనాలు ఢీకొట్టడంతో మృత్యువాత పడుతున్నాయి. ఇటీవల దివాన్‌చెరువు - లాలా చెరువు మధ్య జాతీయ రహదారిపై మూడు గోవులు ఆ విధంగా విగత జీవులయ్యాయి. ఐఎల్‌టీడీ సమీపంలోని వాటర్ వర్క్స్ సమీపంలో కూడా ఒక ఆవు మరణించింది.గోకవరంలో గోవులు రోడ్లపై ఎప్పుడూ కనబడుతూనే ఉంటాయి. రోజూ ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి.



భానుడి దెబ్బకు జనం విలవిల

భానుడి..భగపగ!

- కానరాని వరుణుడు
- మండుతున్న ఎండలు
- 10వ తేదీ వరకూ మంటలే
- మళ్లీ 12 నుంచి 18 వరకు
- వాతావరణ శాఖ హెచ్చరిక

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

ఎండలు మండిపోతున్నాయి. వేసవిని తలపిస్తున్నాయి. వర్షాకాలంలో వానలు పడి.. చల్లగా ఉండాల్సిన వాతావరణం వేడెక్కిపోతోంది.ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఒక పక్క అల్పపీడన ప్రభావంతో వర్షాలు పడతాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేస్తున్నా.. చినుకు జాడ కానరావడం లేదు. మరో వైపు సూర్యుడు మాత్రం తన ప్రతాపం చూపుతున్నాడు. ఇలాంటి సమయంలో బయటకు రావాలంటేనే జనం బెంబేలెత్తిపోతున్నారు. ఏసీ ఉంటే తప్ప గదిలో ఉండలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. ఉదయం 10 గంటల్లోపే జనం బయట పనులన్నీ పూర్తి చేసుకుని ఇంటి దారిపడుతున్నారు. అత్యవర పనులకు బయటకు వచ్చేవారు పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రస్తుత వాతావరణం వేసవిని తలపించేలా ఉందని..అధిక ఉష్ణోగ్రతలతో అల్లాడిపోతున్నామని జిల్లా వాసులు అంటున్నారు.శుక్ర, శనివారాల్లో వాతావరణం మేఘావృతమై ఉంటుందని ఊహించినా..అందుకు విరుద్ధంగానే పరిస్థితులున్నాయి. ఆదివారం ఉష్ణోగ్రతలు మరింత పెరిగాయి.

పదో తేదీ వరకు నిప్పుల కొలిమే..

ఈ నెల ఐదో తేదీ వరకు వర్షాలు పడతాయని చెప్పిన వాతావరణశాఖ.. మరో పిడుగులాంటి వార్తను వినిపించింది.ఈ నెల పదో తేదీ వరకు వాతావరణం నిప్పుల కొలిమిని తలపిస్తుందని అంటున్నారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఈ నెల 12 నుంచి 18వ తేదీ మధ్యలో ఎండలు మరింత ముదురుతాయని చెబుతున్నారు. వాస్తవానికి ఉష్ణోగ్రత సాధారణంగా 30 డిగ్రీలలోపు మాత్రమే ఉంటోంది. కానీ రెండు రోజులుగా 30 నుంచి 35 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అసలే వాతావరణ మార్పులతో ప్రజలు పలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. జ్వరాల బారిన పడుతున్నారు. వర్షాలు పడాల్సిన సమయంలో తిరిగి ఎండలు విజృంభించడంతో ప్రజలు అల్లాడుతున్నారు. సమ్మర్ సీజన్ 2.0ను తలపించేలా ఉన్న ఈ పరిస్థితుల్లో ప్రజలు ఎండలబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు.

సచివాలయ ఉద్యోగుల అడహక్ కమిటీ ఏర్పాటు

రాజమహేంద్రవరం కల్చరల్, సెప్టెంబర్ 7(ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లాలోని సచివాలయ ఉద్యోగులు జిల్లా అడహక్ కమిటీని ఏర్పాటు చేశారు. రాజమ హేంద్రవరం ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా వరసల రాందాస్, కన్వీనర్‌గా కోనాల శుభాకర్, కోచైర్మన్‌గా షేక్ గౌసియా బేగం, కోకన్వీనర్‌గా బాల రజని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గౌరవ చైర్మన్‌గా పి.గిరిప్రసాద్‌ను ఎన్నుకున్నారు.



రేషన్ షాపులకు ఈ పోస్ మిషన్లు

- ఈపోస్ మిషన్లు మార్పు
- జిల్లాలో 2,857 డిపోలు
- త్వరలోనే కొత్త మిషన్లు

సామర్లకోట, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : రేషన్ అక్రమాలను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. దీనిలో భాగంగా ఇటీవల రేషన్ కార్డులను స్మార్ట్‌గా చేసిన ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. రేషన్ డిపోల్లో ఇప్పటి వరకూ ఉన్న ఈ-పోస్ మిషన్లను ప్రభుత్వం మార్చుతోంది. కొత్త వాటిని అందించనుంది. అప్‌డేట్ వెర్షన్‌లతో కూడిన నూతన ఈ-పోస్ మిషన్లతో అక్టోబరు నెల రేషన్ సరుకులను పంపిణీ చేయనున్నారు. ఇప్పటికే కొత్త మిషన్ల వినియోగంపై డీలర్లకు అవగాహన కల్పిస్తున్నారు. రేషన్ డిపోల్లో అక్రమాలను అరికట్టాలనే ఉద్దేశంతో 2015లో అప్పటి టీడీపీ ప్రభుత్వం ఈ-పోస్ మిషన్లను తీసుకొచ్చింది. జీఎల్ 11 మోడల్‌కు చెందిన మిషన్లను అప్పట్లో అందించింది. పదేళ్ల తర్వాత వీటిని మార్చుతూ తిరిగి తెలుగుదేశం ప్రభుత్వంలోనే నూతన ఈ-పోస్ మిషన్లను మార్పులు చేస్తుండడం విశేషం. వీటికి 5జీ సపోర్టు ఉంటుంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 2,857 రేషన్ డిపోలున్నాయి. ఇవి జిల్లాల వారీగా చూస్తే కాకినాడ జిల్లాలో 1,060, అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 926, తూర్పుగోదావరి జిల్లాలో 871 రేషన్ దుకాణాలు ఉన్నాయి. వీటన్నింటికీ కొత్త ఈ-పోస్ మిషన్లను అందించేందుకు పౌరసరఫరాలశాఖ అన్ని సన్నాహాలు పూర్తి చేసింది.

నానో అనొద్దు!

యూరియా.. కొరత లేదయా



పశివేదలలో సొసైటీ వద్ద రైతుల సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ ప్రశాంతి

- 22,500 మెట్రిక్ టన్నులు సరఫరా
- గతేడాది 19 వేల మెట్రిక్ టన్నులు
- పెంచినా సరిపోలేదని ఆందోళన
- కొరత లేదంటున్న కలెక్టర్
- నానో యూరియా వాడాలని సూచన
- రైతుల చెంతకు అధికారులు

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

యూరియాపై రకరకాల వాదనలు వినిపిస్తున్నాయి..కొరత ఉందని రైతులు అంటుంటే.. అదేం లేదని అధికారులు అంటున్నారు.. అలాగని సరఫరా చూస్తుంటే అతీగతీలేకుండా ఉంది. జిల్లాలో 73 వేల హెక్టార్లలో వరిసాగు చేస్తున్నారు. ప్రస్తుతం పంట ఏపుగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో రైతులు యూరియాకు ఎగబడుతున్నారు. అనేక చోట్ల క్యూలు కడుతున్నారు. కానీ అధికారులు మాత్రం యూరియా కొరత లేదని, రైతులు అనవసరంగా కంగారు పడుతున్నారని చెబుతున్నారు. గత సీజన్‌లో సెప్టెంబరు నాటికి 19 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేస్తే ఈ ఏడాది ఇప్ప టికే 22,500 మెట్రిక్ టన్నులు సరఫరా చేశా మని చెబుతున్నారు. కొందరు కావాలనే కొరత ఉందనే ప్రచారం చేస్తున్నారని అంటున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ పి.ప్రశాంతి, ఇతర అధికారులు కొన్ని రోజులుగా రైతుల వద్దకు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిస్థితి పరిశీలిస్తున్నారు. రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. దీనిని వైసీపీ రాజకీయం చేయాలని చూస్తోంది. ఈ నెల 9వ తేదీన ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై అన్నదాత పోరు పేరిట ఆందోళన కార్యక్రమం చేయనున్నారు.

వరికి ఎరువు ఇలా వాడాలి

అధికారుల కథనం ప్రకారం..వరికి నాట్లు వేసే సమయంలో ఎకరాకు యూరియా 25 కేజీలు, డీఏపీ 50 కేజీలు, పొటాష్ 15 కేజీలు వాడాలి.మొత్తం పంట కాలం 150 రోజులు. నాటిన తర్వాత 25 రోజులకు 25 నుంచి 30 కిలోల యూరియా వాడాలి. చిరుపొట్ట దశ అంటే 45 నుంచి 55 రోజులకు 30 కేజీల యూరియా, 20 కేజీల పొటాష్ వాడాలి. రైతులు మొదటి దశలో 30 కేజీలు, రెండో దశలో 45 కేజీలు, మూడో దశలో 45 కేజీలు యూరియా వాడేస్తున్నారు.ఇక్కడ బస్తా అంటే 45 కేజీలు.అంటే సుమారు 3 బస్తాల యూరియా వినియోగిస్తున్నారు.ఇది తప్పుడు విధానమని జిల్లా వ్యవసాయాధికారి ఎస్.మాధవరావు చెబుతున్నారు. యూరియా ఎక్కువగా వినియోగిస్తే నేల చౌడు బారిపోతోంది. ఎక్కువ నీరున్నప్పుడు వేయడం వల్ల అది నీటిలో కలిసిపోతుంది. నీరు ఆవిరైపోవడంతో చాలా ఎరువు వృథా అవుతోంది. చౌకగా వస్తుందనే ఉద్దేశంతోనే యూరియా ఎక్కువ వాడుతున్నారని చెబుతున్నారు. వాస్తవానికి యూరియా బస్తా రూ.2300 కానీ సబ్సిడీపై ప్రభుత్వం కేవలం రూ.266.5కే ఇస్తుంది. దీని వల్ల కేవలం ఎకరానికి 75 కేజీల నుంచి 90 కేజీల యూరియా వాడితే సరిపోయేది. కానీ ఏకంగా 150 కేజీల నుంచి 200 కేజీల వరకూ వాడేస్తున్నారని ఆయన చెబుతున్నారు.

నానో యూరియాతో సత్ఫలితాలు

ప్రస్తుత పరిస్థితులను బట్టి నానో యూ రియా వాడడమే మంచిదని అధికారులు చెబుతున్నారు. కోరుకొండ, సీతానగరం మండ లాల్లో కొంతమంది ఇప్పటికే నానో యూరియా వాడకం మొదలెట్టారు.నానో యూరియా ద్రవ రూపంలో ఉంటుంది. ఎకరాకు అర లీటరు పిచికారీ చేస్తే సరిపోతుంది. అర లీటరు నానో యూరియా ఖరీదు రూ. 225 మాత్రమే. ఇది రెండు సార్లు పిచికారీ చేస్తే సరిపోతుంది.నాట్లు సమయంలో మాత్రం యూరియా వేయాలి.నానో యూరియా ఆకుల ద్వారా మాత్రమే పనిచేస్తుంది. నాట్లు వేసిన తర్వాత 25 రోజులకోసారి, 45 రోజులకు మరోసారి పిచికారీ చేయాలి. నానో యూరియాలో పురు గుమందు కలిపి పిచికారీ చేయవచ్చు.



రాజానగరం మండలం నరేంద్రపురంలో రికార్డులు తనిఖీ చేస్తున్న జేసీ మేఘస్వరూప్

సమస్యలుంటే డయల్ 89779 35611

కొవ్వూరు, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): అవసరం మేరకే యూరియా వినియోగించాలని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. కొవ్వూరు మండలం పశివేదల సొసైటీలో ఆదివారం యూరియా వాడకంపై రైతులతో ముఖాముఖి నిర్వహించారు. జిల్లాలో యూరియా కొరత లేదని.. రైతులందరికి అందజేస్తామన్నారు. నానో యూరియా కూడా అందుబాటులో ఉందన్నారు. ఖరీఫ్‌లో ఇప్పటివరకు 21,500 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా చేశామన్నారు. గతేడాది ఈ సీజన్‌లో 19 వేల మెట్రిక్ టన్నులు విక్రయించామన్నారు. రైతులకు ఏమైనా ఇబ్బందులుంటే 89779 35611 నెంబరులో సంప్రదించాలన్నారు. అక్టోబరు చివరి వరకు యూరియా సరఫరా జరుగుతుందన్నారు. వ్యవసాయేతర అవసరాలకు యూరియా వాడకుండా అధికారులు తనిఖీలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాణిసుస్మిత, జిల్లా సహకార అధికారి వెంకటరమణ, సొసైటీ అధ్యక్షుడు గారపాటి రామచంద్రరావు,రైతులు బేతిన నారాయణ, గారపాటి శ్రీనివాసరావు, తహశీల్దార్ ఎం.దుర్గాప్రసాద్, ఏవోలు సిహెచ్.శ్రీనివాసరావు, ఎ.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తత అవసరమే..

- పశువులు, జీవాల పట్ల అశ్రద్ధ వద్దు
- ప్రస్తుతం వ్యాధులు వ్యాప్తి చెందే కాలం
- లక్షణాలు కనబడితే పశువైద్యులను సంప్రదించాలి

కాకినాడ క్రైం, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పశువులు(గేదెలు, ఆవులు), జీవాలు(మేకలు, గొర్రెలు)ను పెంచే పెంపకందార్లు వాటిని చంటి పిల్లలు మాదిరిగా చూసుకుంటారు. ప్రస్తుతం వర్షాకాలంలో పశువులకు అనేక రకాల వ్యాధులు సోకుతాయి. అప్పటివరకు ఎండతో మరిగి ఉన్న నేల వర్షపు నీరు, వరదలతో తడిసి వరదలు తగ్గుముఖం పట్టాక మురుగు నీరు ఇంకి, వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుంది. నేల చిత్తడిగా మారినప్పుడు అనేక రోగాలు సంక్రమిస్తాయి. ఒక్కోసారి మూగజీవాలకు సంక్రమించేవి సాధారణ వ్యాధులు అయినా అప్రమత్తతతో కూడిన సంరక్షణ చర్యలు తీసుకోకపోతే వ్యాధి తీవ్రతరమై పశువు మరణించి పాడిరైతు నష్టపోయే అవకాశం ఉంటుంది. అందువల్ల పశువుల ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వెటర్నరీ వైద్యులు సూచిస్తున్నారు.

వచ్చే వ్యాధులు...

వర్షాకాలంలో పశువులకు గొంతు వాపు వ్యాధి, ముద్ద చర్మ వ్యాధి, జబ్బ వాపు వ్యాధి, గాలి కుంటు వ్యాధి, జలగ వ్యాధి జీవాలకు నీలి నాలుక వ్యాధి, కాలి పుండు వ్యాధులు సంక్రమించడానికి ఎక్కువగా అవకాశాలున్నాయి. గొంతు వాపు వ్యాధిలో గొంతు కింది భాగంలో జలవాపు ప్రారంభమై క్రమంగా మెడ కింది భాగానికి అనంతరం రొమ్ము భాగానికి చేరి ఆయాసంతో కూడిన గురక వచ్చి నోరు, ముక్కు నుంచి నురగ కారుస్తుంది. ఈ లక్షణం కనబడిన వెంటనే వైద్యచికిత్స అందకపోతే పశువు మరణిస్తుంది. ముద్ద చర్మ వ్యాధిలో తీవ్ర జ్వరంతోపాటు చర్మం కింద కణుతులు వచ్చి కళ్లు, ముక్కు నుంచి నీరు కారుతుంది. దూడల్లో వ్యాధి తీవ్రత ఎక్కువైతే చనిపోయే అవకాశాలు ఎక్కువ. జబ్బవాపు వ్యాధి సోకిన పశువులకు జ్వర తీవ్రత ఎక్కువగా ఉండి శ్వాస తీసుకోవడం కష్టంగా ఉంటుంది. కండరాలవాపు, ఆ ప్రదేశంలో చర్మం కమిలి వెచ్చగా, నొప్పిగా ఉంటుంది. చేత్తో ఒత్తిడి కలిగించినప్పుడు గాలి బుడగల శబ్దం వినిపిస్తుంది. గాలికుంటు వ్యాధిలో జ్వరంతోపాటు నోటిలో, గిట్టల మధ్య పుండ్లు ఏర్పడతాయి. ఆహారం సరిగా తీసుకోలేకపోవడం వల్ల నీరసపడిపోవడంతో పాల దిగిబడి, పునరుత్పత్తి సామర్థ్యం తగ్గిపోతుంది. వ్యాధి తీవ్రత అధికంగా ఉన్న దూడలు మరణించే అవకాశాలు ఎక్కువ. జీవాల్లో అయితే నీలి నాలుక వ్యాధితో నోటిలో అధికంగా పుండ్లు ఏర్పడతాయి. ఈ వ్యాధి వల్ల గిట్టల మధ్య వాపు వచ్చి చర్మం ఎర్రగా మారి క్రమంగా పగుళ్లు ఏర్పడతాయి. జ్వరం, నొప్పి వల్ల సరిగా నడవలేక ఆహారం తీసుకోవడం కష్టతరమవుతుంది.



పశువుకు ముద్ద చర్మ వ్యాధి సోకిన దృశ్యం (ఫైల్)



మేకకు వ్యాక్సిన్ వేస్తున్న వెటర్నరీ డాక్టర్ (ఫైల్)

ఉచితంగా టీకాలు...

ఈ వ్యాధులకు నివారణా చర్యగా జిల్లా పశుసంవర్ధకశాఖ ఏడాదికి రెండుసార్లు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా టీకాలు సరఫరా చేస్తుంది. జిల్లాలోని పశువైద్యశాలలు, రైతు సేవా కేంద్రాల్లో ఈ టీకాలు అందుబాటులో ఉంటాయి. గొంతువాపు, జబ్బవాపు వ్యాధులకు ఏప్రిల్, నవంబర్ నెలలో, గాలి కుంటువ్యాధికి సెప్టెంబర్, ఫిబ్రవరి నెలలో ముద్ద చర్మ వ్యాధి, నీలి నాలుక వ్యాధులకు జూన్, జూలై నెలల్లో పశువైద్యసిబ్బంది టీకాలు వేస్తారు. ఈ టీకాలు వ్యాధి పొడుగునా పశువైద్యకేంద్రాల్లో అందుబాటులో ఉంటాయి. రైతులు ఈ సేవలను వినియోగించుకుని నష్టాలను నివారించుకోవచ్చు.

ముందస్తు జాగ్రత్త చర్యలు తప్పనిసరి

సీజనల్ వ్యాధులను నివారించేందుకు ముందస్తు జాగ్రత్త చర్యలు తప్పనిసరిగా పాటించాలి. పశువుల పాకల చుట్టూ దోమ తెరలు ఏర్పాటు చేసుకోవాలి. ఆయా పరిసర ప్రాంతాల్లో పొడిగా నీళ్లు నిల్వకుండా చూసుకోవాలి. పశువుల షెడ్లలో దోమల బెడద ఎక్కువగా ఉన్నప్పుడు వాటిని నియంత్రించేందుకు సాయంత్రం సమయాల్లో పచ్చి వేపాకు పొగ పెట్టడం ద్వారా చాలావరకు ఆ సమస్యను నియంత్రించవచ్చు. పశువులు వర్షంలో తడవకుండా షెడ్లలో ఉంచడం, ఎత్తైన ప్రదేశాల్లో ఉంచడం, కలుషిత నీరు తాగకుండా జాగ్రత్తలు తీసుకోవడం, పశువులశాలలు పరిశుభ్రంగా ఉంచడం వ్యాధి బారినపడిన పశువులను ఆరోగ్యంగా ఉన్న పశువుల నుంచి వేరు చేయడం, అనారోగ్యంతో ఉన్న పశువులకు సకాలంలో వైద్యచికిత్స అందించేలా చర్యలు తీసుకోవడం వంటి ముందస్తు జాగ్రత్త తీసుకుంటే పశువులు, జీవాలు వ్యాధుల బారిన పడకుండా ఉండడమే కాకుండా రైతులు కూడా నష్టపోకుండా ఉంటారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న పశువైద్యశాలల్లో టీకాలతోపాటు పశువులు, జీవాలకు కావాల్సిన మందులు సమృద్ధిగా ఉన్నాయి.

డాక్టర్ వై.కృష్ణజ్యోతి, డీడీ, పశుసంవర్ధకశాఖ, కాకినాడ జిల్లా

తెలియని రోగం... తెగ ఇబ్బంది!

- లబ్బర్తి, లాగరాయి, కింద్ర గ్రామాల ప్రజల అవస్థలు
- జ్వరం, కీళ్ల, నడుం నొప్పులతో సతమతం



లబ్బర్తి గ్రామంలో మంచం పట్టిన యువతి

రాజవొమ్మంగి సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో తెలియని రోగంతో మూడు గ్రామాల ప్రజలు మంచం పట్టారు. మండలంలోని లబ్బర్తి, లాగరాయి, కింద్ర గ్రామాల ప్రజలు గత 2 నెలలుగా అనారోగ్యంతో ఆసుపత్రులకు రూ.లక్షలు వెచ్చిస్తున్నారు. 3 గ్రామాల్లో ప్రజలకు ఒకే రీతిగా.. జ్వరం రావడం ఆసుపత్రికి వెళ్లి మందులు వాడిన తరువాత జ్వరం తగ్గుముఖం పట్టి, కీళ్ల నొప్పులు, నడుం పట్టేసి మంచంపై నుంచి సైతం లెగలేకుండా ఉంటున్నారు. నిత్యం పెయిన్ కిల్లర్ ట్యాబ్లెట్లు వేసుకుంటే తప్ప కాలకృత్యాలు కూడ తీర్చుకోలేని పరిస్థితి. ఈ గ్రామాల ప్రజలు లాగరాయి ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు వాడిన పనిచేయలేదని, మైదాన ప్రాంతాలలో ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకుంటున్నామని వాపోయారు. దీనిపై రాజవొమ్మంగి ఎంపీపీ గోము వెంకటలక్ష్మి మాట్లడుతూ గతంలో దీనిపై జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేయడంతో డీఎంహెచ్‌వోని పంపాగా రోగులను పరిశీలించి బ్లడ్ శాంపిల్స్‌ను ల్యాబ్‌కి పంపినా అధికారులు నేటికి ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. ప్రజలు మృత్యువాత పడితే కాని స్పందించరా అని ఎంపీపీ ప్రశ్నించారు. అయితే పారిశుధ్య లోపమా, నీటి కాలుష్యమా, వైద్యులు పట్టించుకోని వైనమా తెలియదు కాని ఉన్నతాధికారులు తక్షణం స్పందించి గ్రామాల్లో తాము పడుతున్న అనారోగ్య సమస్యలపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



కింద్ర గ్రామంలో రామాలయ ఆరుబయట జారబడ్డ జనం

గ్రహణం వేళ తెరిచి ఉన్న పాదగయ



తెరిచి ఉన్న కుక్కుటేశ్వరస్వామి ఆలయం

కుక్కుటేశునికి అభిషేకాలు

పిఠాపురం, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): సంపూర్ణ చంద్రగ్రహణం సమయంలో కాకినాడ జిల్లా పిఠాపురంలోని పాదగయ క్షేత్రం తెరిచే ఉంది. గ్రహణ సమయంలో రాష్ట్రంలోని అన్ని ఆలయాలను మూసివేసినా పాదగయతో పాటు శ్రీకాళహస్తి ఆలయాలు మాత్రమే తెరిచి ఉంటాయి. ప్రాచీన కాలం నుంచి వస్తున్న సంప్రదాయాలకు అనుగుణంగా గ్రహణ సమయంలో కుక్కుటేశ్వరస్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. బ్రాహ్మణులు, అర్చకులు, పురోహితులు పాదగయ పుష్కరిణిలో పట్టువిడుపు స్నానాలు ఆచరించారు. పాదగయలోని కుక్కుటేశ్వరస్వామి ఆలయంతో పాటు అన్ని ఆలయాలు తెరిచే ఉన్నాయి. పూజల్లో ఆలయ ఈవో కాట్నం జగన్మోహన శ్రీనివాస్ తదితరులున్నారు.

ఇంటి నుంచి బయటకు వెళ్లి.. చెరువులో శవంగా తేలి!

దుర్గాడలో యువకుడి మృతి



వెంకటేష్ (ఫైల్)

గొల్లప్రోలు రూరల్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి బయటకు వెళ్లిన యువకుడు చెరువులో శవమై తేలి కనిపించాడు. కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామానికి చెందిన బొమ్మిడి వెంకటేష్(25) ఈనెల 6వ తేదీ మధ్యాహ్నం భోజనం చేసి ఇంటి నుంచి బయటకువెళ్లాడు. తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు వెతికినా ఫలితం లేకపోయింది. ఆదివారం గ్రామంలోని కొత్త చెరువులో వెంకటేష్ మృతదేహం ఉండడాన్ని గ్రామస్తులు గుర్తించారు. అతడు బహిర్భూమికి వెళ్లి జారిపడి మరణించి ఉండవచ్చని భావిస్తున్నారు. అతడికి భార్య, కూతూరు ఉన్నారు. వ్యవసాయ కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించే వెంకటేష్ మరణించడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. గొల్లప్రోలు ఎస్‌ఐ రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో జూనియర్ లైన్‌మెన్ మృతి



నాగార్జున (ఫైల్)

ఎటపాక, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో జూనియర్ లైన్‌మెన్ మృతిచెందిన ఘటన అల్లూరి జిల్లా ఎటపాక మండలం వెంకటరెడ్డిపేట గ్రామంలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. గుండాల గ్రామ సచివాలయంలో జూనియర్ లైన్‌మెన్‌గా పనిచేస్తున్న ముర్రం నాగార్జున (35) మరో లైన్‌మెన్ శంకర్‌తో కలిసి ఆదివారం మధ్యాహ్నం వెంకటరెడ్డిపేట గ్రామం వెళ్లారు. ఎల్‌టీ విద్యుల్ లైన్‌పై చెట్టు కొమ్మలు విరిగిపడి గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని సమాచారం ఇవ్వడంతో ఇద్దరు పరిశీలించారు. విద్యుత్ సరఫరా నిలిపి వేసి లైన్ పై చెట్ల కొమ్మలు తొలగించే క్రమంలో విద్యుత్ సరఫరా జరగడంతో నాగార్జున, శంకర్ విద్యుత్ షాక్‌కు గురయ్యారు. దీంతో నాగార్జున అపస్మారక స్థితికి వెళ్లడంతో వెంటనే భద్రాచలం ఏరియా వైద్యశాలకు తరలించారు. అయితే అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. కాగా నాగార్జున స్వగ్రామం ఎటపాక మండలం బొజ్జిగుప్ప గ్రామం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కళారంగాన్ని ఆదరిస్తున్న కాకినాడ ప్రజలు

సినీ నటుడు తనికెళ్ల భరణి



జీవన సాఫల్యం పురస్కారం అందుకుంటున్న తనికెళ్ల భరణి

కార్పొరేషన్(కాకినాడ), సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): సినీ నటుడు కాకముందు సుమారు 45 ఏళ్ల క్రితం కాకినాడలో నాటకం రాశానని, అప్పుడు ప్రజలు నాటక, కళారంగాన్ని ఎలా ఆదరించారో నేటికి అలాగే ఆదరాభిమానాలు చూపించడం తనను మంత్రముగ్ధున్ని చేసిందని నటుడు, రచయిత, దర్శకుడు తనికెళ్ల భరణి అన్నారు. దంటు కళాక్షేత్రంలో ఆదివారం రాత్రి వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, దియంగ్మెన్స్ హ్యాపీక్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమెరికామెడీ కథలు నాటికల ప్రదర్శనలో భాగంగా తనికెళ్ల భరణికి జీవన సాఫల్యం పురస్కారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాకారులు చప్పట్లు మాత్రమే కోరుకుంటారని, ఇక్కడ హాలు నిండుగా ఉన్న జనాన్ని చూస్తుంటే ఎనలేని ఆనందంగా ఉందన్నారు. సుమారు వందేళ్లకు పైబడి నాటక రంగానికి దియంగ్మెన్స్ హ్యాపీ క్లబ్, దంటు కుటుంబీకులు చేస్తున్న సేవలు నిరుపమానమన్నారు. అమెరికాలో ఉంటూనే తెలుగు సాహిత్యం, భాష, కళలల పట్ల మక్కువతో వంగూరి చిట్టెన్ రాజు ఎంతో పాటుపడుతున్నారన్నారు. చిట్టెన్ రాజు మాట్లాడుతూ తనికెళ్ల భరణి నటుడిగా, సాహితీవేత్తగా తనకంటూ ప్రత్యేక ముద్రను వేసుకున్నారని ఆయనకు పురస్కారం అందజేయడం ఆనందంగా ఉందన్నారు. బామ్మాయణం, సన్యాసీ నవ్వాడు, భార్య బాధితుల సంఘం నాటికలు ఆద్యంతం నవ్విస్తూ ఆలోచింపజేశాయి. యంగ్మెన్స్ హ్యాపీ క్లబ్ అధ్యక్షుడు దంటు సూర్యారావు, కార్యదర్శి నాదెళ్ల ప్రభుదాసు, మార్ని జానకిరామ్ చౌదరి, కృష్ణారావు, సుచిత్రమూర్తి పాల్గొన్నారు.

చంద్రగ్రహణం ఎఫెక్ట్ ఆలయాలు మూసివేత

అన్నవరంలో...


అన్నవరం, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా కాకినాడ జిల్లా అన్నవరంలో సత్యదేవుడి ఆలయం తలుపులు ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు మూసివేశారు. ఉదయం 10గంటలకు వ్రతం టిక్కెట్ల విక్రయాలు నిలుపుదల చేశారు. ప్రధానాలయంతో పాటుగా తూర్పురాజగోపురం, పశ్చిమ రాజగోపుర తలుపులకు కవాటబంధనం గావించారు. గ్రహణం అనంతరం సోమవారం ఉదయం ఆలయాన్ని సంప్రోక్షణ గావించి ఉదయం 7 గంటల నుంచి సర్వదర్శనాలు ప్రారంభమవుతాయని ఈవో సుబ్బారావు తెలిపారు. కవాటబంధనం కార్యక్రమంలో ఈవోతో పాటుగా ప్రధానార్చకులు కోట సుబ్రహ్మణ్యం, ఏఈవో భాస్కర్ ఉన్నారు.

అంతర్వేదిలో...

అంతర్వేది, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి ఆలయాన్ని మూసివేసినట్టు ఆలయ సహాయ కమిషనర్ ఎం.ప్రసాద్ తెలిపారు. సోమవారం ఉదయం సంప్రోక్షణ అనంతరం దర్శనాలు ప్రారంభమవుతాయన్నారు. నిత్యం జరిగే ఆర్జిత అభిషేకాలు రద్దు చేసి ఉదయం 10గంటలకు సుదర్శన హోమం నిర్వహిస్తామన్నారు.



అంతర్వేదిలో ఆలయాన్ని మూసివేస్తున్న అర్చకులు, అధికారులు



సామర్లకోట భీమేశ్వరాలయ తలుపులు మూసివేసిన దృశ్యం



ద్రాక్షారామలో భీమేశ్వరాలయ ప్రధాన ద్వారం మూసివేస్తున్న అర్చకస్వామి

సామర్లకోటలో...

సామర్లకోట (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా సామర్లకోటలో పంచారామ పుణ్యక్షేత్రమైన కుమారారామ భీమేశ్వరాలయం తలుపులను ఆదివారం మధ్యాహ్నం దేవాదాయ అధికారుల సమక్షంలో ఆలయ పండితులు మూ సివేశారు. గ్రహణం విడుపు అనంతరం సోమ వారం ఉదయం ఆలయ ఆవరణ అంతా సంప్రో క్షణ చర్యల తర్వాత స్వామి,అమ్మవార్లకు నిత్యపూజలు ప్రారంభించి దర్శనాలకు భక్తులకు అనుమతిస్తామని ఈవో నీలకంఠం తెలిపారు.

ద్రాక్షారామలో...

ద్రాక్షారామ (ఆంధ్రజ్యోతి): సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా ఆదివారం కోనసీమ జిల్లాలోని ద్రాక్షారామ భీమేశ్వరాలయాన్ని మూసివేశారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు స్వామికి మహానివేదన సమర్పించారు. అనంతరం ఆలయం తలుపులు మూసివేశారు. సోమవారం ఉదయం మహాసంప్రోక్షణ అనంతరం 7.30 గంటలకు ఆలయం తెరుస్తామని, భక్తులను దర్శనాలకు అనుమతిస్తామని ఆలయ సహాయ కమీషనరు అల్లు వెంకట దుర్గాభవానీ తెలిపారు.

వాడపల్లిలో...

ఆత్రేయపురం (ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు ఆలయ అర్చకులు మూసివేశారు. సోమవారం ఉదయం 7 గంటలకు ఆలయాన్ని తెరిచి సంప్రోక్షణ పూజల అనంతరం భక్తులకు దర్శనాలు అనుమతి ఇస్తామని ఆలయ ఉపకమిషనరు సూర్యచక్రధరరావు తెలిపారు.



వాడపల్లిలో తాళాలు వేస్తున్న అర్చకులు

'జయలక్ష్మి' బాధితులకు సత్వర న్యాయం చేయాలి

తక్షణం మహాజన సభ ఏర్పాటు చేయాలి

బాధితుల సంఘం డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న జయలక్ష్మి సొసైటీ బాధితుల సంఘం ప్రతినిధులు

సర్పవరం జంక్షన్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కోట్లాది రూపాయల ఆర్థిక మోసానికి పాల్పడిన నిందితులపై చర్యలు, సీబీసీఐడీ సీజ్ చేసిన ఆస్తులు కోర్టు ద్వారా సొసైటీకి వచ్చేలా చర్యలు తీసుకోవడంలో జయలక్ష్మి సొసైటీ పాలకవర్గం వైఫల్యం చెందింది. ఆర్థిక లావాదేవీల కార్యకలాపాల్లో పారదర్శకత లోపించడంతో సుమారు రూ.3.7కోట్ల అవకతవకలు జరిగాయి. బాధితులకు సత్వర న్యాయం చేయాలని, తక్షణం మహాజన సభ ఏర్పాటు చేయాలని ది జయలక్ష్మి ఎంఏఎం సొసైటీ లిమిటెడ్ డిపాజిటర్స్ బాధితుల సంఘం డిమాండ్ చేసింది. ఆదివారం కాకినాడ విద్యుత్తునగర్‌లోని చల్లా కల్యాణ మండపంలో బాధితుల సంఘం కార్యదర్శి పిల్లి గణేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సభ్యులు ఆకెళ్ల సుబ్రహ్మణ్యం, కస్తూరి రవికుమార్, టీవీడీఎన్‌వీపీ రావు, జీవీవీ రెడ్డి, రాజగోపాల్ మాట్లాడారు. ప్రస్తుత బోర్డు పనితీరు సక్రమంగా లేదని, రుణాల వసూళ్లు, బ్యాంకు డిపాజిట్లలో అవకతవకలు జరిగాయని విమర్శించారు. రుణం తీసుకున్న వ్యక్తుల నుంచి పూర్తిస్థాయిలో డబ్బులు రికవరీ చేయకుండా డాక్యుమెంట్లు వెనక్కి ఇచ్చేశారని, దీని వల్ల సొసైటీకి సుమారు రూ.3.7కోట్ల మేర నష్టం వాటిల్లినట్టు ఇటీవల అధికారుల విచారణలో తేటతెల్లమైందన్నారు. ఏపీఎంఏసీఎస్ యాక్ట్ 21 మేరకు చైర్మన్, మరో నలుగురు డైరెక్టర్లపై క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు బాధ్యులుగా రిపోర్టులో పేర్కొన్నారు. 'నిందితులు, లోన్ తీసుకున్న వారి ఆస్తులు సీజ్ చేయించాం... కోర్టుల్లో ఉన్నాయి... నిందితులపై కేసులు, చార్జిషీట్లు వేయిస్తున్నా'మని కబుర్లు చెప్పడం తప్పించి ఎటువంటి ఫలితం కనిపించట్లేదన్నారు. సొసైటీ ఏర్పాటై సుమారు మూడేళ్లు కావచ్చినా బాధితులకు నేటికీ ఏ న్యాయం జరగలేదన్నారు. బాధితుల్లో సుమారు 80మందికి పైగా చనిపోయారన్నారు. ప్రస్తుత బోర్డు సభ్యులు అనుసరిస్తున్న చర్యలపై సభ్యులు అసంతృప్తితో ఉన్నారని, తక్షణం మహాజన సభ ఏర్పాటు చేసి బోర్డులో మార్పులు, చేర్పులు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో సొసైటీ నిర్వహణ కోసం బాధితులంతా కలసి చైర్మన్‌కు రూ.లక్ష చెక్కు ఇచ్చామని, తక్షణం వడ్డీతో సహా వెనక్కి ఇవ్వాలని, బాధిత సంఘంలో సభ్యుల మార్పులు, చేర్పులు చేపట్టాలన్నారు. అవసరమైతే ఈ మేరకు క్రిమినల్ కేసులు వేయడం, ప్రభుత్వ జోక్యంతో పాత కమిటీని రద్దుచేసి నూతన పాలకవర్గాన్ని ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సభ్యులు తీర్మానించారు. సమావేశంలో కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురంలకు చెందిన సుమారు 150 మంది సభ్యులు పాల్గొన్నారు.

'అద్దేపల్లి అభిప్రాయం ధృడం'



రెంటాల దంపతులకు అద్దేపల్లి పురస్కారం అందజేస్తున్న అతిథులు

కార్పొరేషన్ (కాకినాడ), సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): అద్దేపల్లి రామమోహనరావు ముక్కుసూటిగా, ధృడమైన అభిప్రాయాలు కలిగి ఉండేవారని, ఆయన రచనల్లోనూ అది ప్రస్ఫుటిస్తుందని వక్తలు పేర్కొన్నారు. ప్రజాకవి అద్దేపల్లి రామమోహనరావు సాహిత్య పురస్కారం 2025 ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి కల్పనా సెంటర్లోని రోటరీ హాల్లో నిర్వహించారు. అద్దేపల్లి రామ్మోహనరావు సాహిత్య పురస్కార వేదిక ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి అద్దేపల్లి ఉదయ భాస్కరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాజమహేంద్రవరానికి చెందిన ఎస్ఆర్.పృథ్వీ మాట్లాడుతూ వయోబేధం లేకుండా ప్రతీ ఒక్కరినీ సాహిత్యంలో ప్రోత్సహించిన గొప్ప సాహితీవేత్త అద్దేపల్లిగా పేర్కొన్నారు. మధునాపంతుల సత్యనారాయణ మాట్లాడుతూ అద్దేపల్లి ఆధునిక కవిత్వం వైపు వచ్చి అనేక రచనలు చేశారన్నారు. ప్రపంచీకరణను వ్యతిరేకిస్తూ తన సాహిత్యంలో దాన్ని ప్రతిధ్వనింపజేశారన్నారు. పురస్కార గ్రహీత రెంటాల శ్రీవేంకటేశ్వరరావు మాట్లాడుతూ గజల్స్ పాడిన వారిలో అర్థవంతంగా పాడి కొత్త వరవడికి అద్దేపల్లి శ్రీకారం చుట్టారన్నారు. అనంతరం అతిథులు రెంటాల దంపతులకు అద్దేపల్లి రామ్మోహనరావు సాహిత్య పురస్కారాన్ని అందజేసి సత్కరించారు. వచన కవిత పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో అద్దేపల్లి రాధాకృష్ణ, అద్దే పల్లి ప్రభు, వాడ్రేవు వీరలక్ష్మిదేవి, గౌరినాయుడు, గనారా, సాహితీ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

దళితుడిపై దాడి

అట్రాసిటీ కేసు నమోదు



గాయాలు చూపుతున్న వెంకటేష్

ఎటపాక, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కులం పేరుతో దళితుడిని దూషిస్తూ కర్రతో దాడిన వ్యక్తిపై పోలీస్ స్టేషన్‌లో అట్రాసిటీ కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ అప్పల రాజు తెలిపారు. వివరాల ప్రకారం.. అల్లూరి జిల్లా ఎటపాక మండలం గౌరిదేవిపేట గ్రామానికి చెందిన పశువుల కాపరి గవ్వల వెంకటేష్ రోజు మాదిరిగానే గెదేలను మేపడానికి వెళ్తున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన జంగాల సాయిబాబు తన గెదే, లేగదూడను తొలుకెళ్లే వియషంలో ఇద్దరి మధ్య వివాదం జరిగింది. ఈ క్రమంలో వెంకటేష్ గెదేలతో సాయంత్రం ఇంటికి తిరికొస్తుండగా అతడిని సాయిబాబు కులం పేరుతో దూషించడంతోపాటు దుర్భాషలాడుతూ కర్రతో దాడి చేశాడు. దీంతో తల, చేతిపై గాయాలయ్యాయి. బాధితుడు ఫిర్యాదు మేరకు సాయిబాబుపై అట్రాసిటీ కేసు నమోదు చేశామని ఎస్‌ఐ అప్పలరాజు తెలిపారు.

డొంకరాయి నుంచి దిగువకు నీటి విడుదల

మోతుగూడెం, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): సీలేరు కాంప్లెక్స్ పరిధిలోని డొంకరాయి జలాశయం నుంచి దిగువకు నీటి విడుదల ఆదివారం కూడా కొనసాగిందని జెన్‌కో అధికార్లు తెలిపారు. జలాశయంలో నీటి మట్టం 1034.60 అడుగుల వద్ద స్థిరంగా కొనసాగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ నేపథ్యంలో జలాశయం నీటి మట్టం 1034.60 అడుగులకు పెరగకుండా జలాశయం నుంచి దిగువకు 1000క్యూసెక్కుల నీటిని, అలాగే పొల్లూరు జల విద్యుత్ కేంద్రానికి పవర్ కెనాల్ ద్వారా మరో 4వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్న జెన్‌కో అధికారులు తెలిపారు.

ప్రకృతితో కలిసి నడిస్తే ఎన్నో విజయాలు!

జన విజ్ఞాన వేదిక జిల్లా సభలో వక్తలు


సభలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ బాబూరావు

రాజమహేంద్రవరం అర్బన్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి నుంచి మానవుడు ఎన్నో నేర్చుకున్నాడని, ప్రకృతితో కలిసి నడిచే మానవ పరిణామ క్రమంలో ఎన్నో విజయాలు సొంతం చేసుకున్నాడని మాజీ ఎంపీ మిడియం బాబూరావు అన్నారు. ఆదివారం రాజమహేంద్రవరంలోని యూటీఎఫ్ హాల్‌లో జన విజ్ఞాన వేదిక జిల్లా సభ జరిగింది. ఈ సభలో వక్తలు ప్రకృతి-సమాజం-సైన్సు అనే అంశంపై ప్రసంగించారు. బాబూరావు మాట్లాడుతూ ప్రస్తుతం అభివృద్ధి పేరుతో ప్రకృతి విధ్వంసం జరుగుతోందని, ఇది మానవ మనుగడకు ప్రమాదకరమన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి మాట్లాడుతూ ప్రజల్లో మూఢ నమ్మకాలు పారదోలి శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించడానికి జనవిజ్ఞాన వేదిక మరింత క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. సభకు అధ్యక్షుడు కె.వీమయ్య అధ్యక్షత వహించారు. రాష్ట్ర కార్యదర్శి కేఎంఎంఆర్ ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రవిబాబు మాట్లాడారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బీమయ్య, ప్రధాన కార్యదర్శిగా రవిబాబు, కోశాధికారిగా జి.తాతారావు, ఇతర కార్యవర్గం ఎన్నికైంది.

'జీఎస్టీ రద్దు.. ఇన్సూరెన్స్ ఉద్యోగుల విజయం'

రాజమహేంద్రవరం రూరల్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తీసుకున్న పోరాట ఫలితంగా జీవిత బీమా(ఎల్ఐసీ)పై జీఎస్టీ తొలగింపు సాధ్యమైందని ఎల్ఐసీ ఉద్యోగుల సంఘ నాయకుడు పులుగుర్త సాయిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఇన్సూరెన్స్ రంగం దేశ ఆర్థిక వ్యవస్థకు ఒక ఆధారమని, అటువంటి దానిపై జీఎస్టీ విధించడం ప్రజలకు తీవ్ర భారంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఎదుర్కొని దశల వారీగా ఉద్యమాలను ముమ్మరం చేస్తూ పార్లమెంట్, రాజ్యసభ సభ్యులను కలిసి నిరంతర పోరాడడంతో జీఎస్టీ తొలగింపు జరిగిందన్నారు. ఏఐఐఈఏ సాధించిన ఈ విజయం ఇన్సూరెన్స్ రంగంలోని కార్మికుల ఉద్యమాలకు ప్రేరణగా నిలుస్తుందని సాయిబాబా అన్నారు.

వీరెడ్డికి సర్వేపల్లి ఇన్స్పిరేషనల్ అవార్డు


రాజమహేంద్రవరంలో అవార్డు అందుకుంటున్న వీరెడ్డి

బిక్కవోలు, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): పందలపాక జడ్పీ ఉన్నత పాఠశాలలో బయాలజీ ఉపాధ్యాయుడు కర్రి వీరెడ్డి ఆదివారం రాజమహేంద్రవరంలోని దానవాయిపేట ధర్మవరా కమ్యూనిటీ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఇన్స్పిరేషనల్ అవార్డు అందుకున్నారు. పాన్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వీరెడ్డికి అవార్డును ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి, మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్, డిప్యూటీ కలెక్టర్ ఎంవీవీ సత్యనారాయణ, ఎస్ఆర్ జిల్లా ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా వీరెడ్డిని స్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ కోళ్ల సత్తిరాజు, హెచ్ఎం లిక్కి శ్రీనివాసరెడ్డి, చిలుకూరి శ్రీనివాసరావు, ద్వారంపూడి యువరాజారెడ్డి అభినందించారు.

పదో తరగతి పరీక్షల మూల్యాంకనం డబ్బులు ఎప్పుడిస్తారు ?: యూటీఎఫ్

రాజమహేంద్రవరం అర్బన్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం పదో తరగతి పరీక్షలు నిర్వహించి ఐదు నెలలు కావస్తున్నా మూల్యాంకన విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయులకు నేటికీ పూర్తిస్థాయిలో నిర్వహణ ఖర్చులు ఇవ్వకపోవడం అన్యాయమని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.జయకర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ పదో తరగతి పరీక్ష పేపర్ల మూల్యాంకనం కోసం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సొంత ఛార్జీలతో సమీప ప్రాంతాల నుంచి వచ్చి విధులు నిర్వర్తించారని తెలిపారు. ఇప్పటి వరకూ సెట్టుండి రూ.13 లక్షలు చెల్లించారని, ఇంకా రూ.30 లక్షలు మేర చెల్లించాలని, సిబ్బందికి సొమ్ములు చెల్లించడంలో జాప్యం సరికాదని జయకర్ అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మూల్యాంకన విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయులకు పూర్తిస్థాయిలో టీఏ, డీఏలు, ఇతర ఖర్చులు, రెమ్యునరేషన్ చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రభుత్వ నిర్ణయంతో ప్రజారోగ్య వ్యవస్థకు దెబ్బ

సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఉమామహేశ్వరరావు

రాజమహేంద్రవరం అర్బన్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం వైద్యవిద్య, ఆరోగ్యశీలపై తీసుకున్న నిర్ణయం ప్రజారోగ్య వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీస్తుందని, ఈ రెండింటినీ ప్రభుత్వమే అభివృద్ధి చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఉమామహేశ్వరరావు అన్నారు. ఆదివారం రాజమహేంద్రవరంలో నిర్వహించిన సీపీఎం జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న పది మెడికల్ కాలేజీలను పీపీపీ పేరుతో ప్రైవేటుపరం చేయాలనుకోవడం దారుణమన్నారు. ప్రైవేట్ యాజమాన్యాలు సెల్ఫ్ ఫైనాన్స్ పేరుతో మెడికల్ కాలేజీల్లో ఉన్న రిజర్వేషన్ సీట్లలో సగం సీట్లను లక్షల రూపాయలకు అమ్ముకునే జీవో 107, 108లను రద్దు చేయాలని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, ఆరోగ్యశ్రీ పథకాన్ని కూడా ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పే చేయాలని దుర్మార్గమని, ప్రజారోగ్యాన్ని గాలికి వదిలివేయడమేనని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి టి.అరుణ్, నాయకులు వి.వివన్, జువ్వల రాంబాబు, తులసి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

దళిత విభజన.. దేశ విభజన

వర్గీకరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి.. కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్



రాజమహేంద్రవరం సిటీ, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): దళిత విభజన దేశ విభజనకు దారి తీస్తుందని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ అన్నారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ పేరుతో దళిత విభజన జరిగిందన్నారు. ఏపీలో మాలలు, తెలంగాణలో మాదిగలు అధికంగా ఉన్నారు. ఏపీలో వర్గీకరణ చేయడం చంద్రబాబు చేసిన పొరపాటు అని, ఆయన దళితులను విభజించి పరిపాలిస్తున్నారన్నారు. వర్గీకరణ బిల్లును తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల భూములు అమ్మకాల్లో వాటాలు పంచుకుంటున్నారని ఆరోపించారు. ఆటువంటి మాని మెడికల్ కాలేజీలను ప్రభుత్వ ఆధ్వర్యంలో నడపాలన్నారు. ప్రధాని మోదీ తన మిత్రులకు క్రూడ్ ఆయిల్‌ను ఇస్తున్నారని, రష్యా నుంచి దిగుమతి అవుతున్న క్రూడ్‌ఆయిల్‌లో భారీ అవినీతి జరిగిందని, దానిపై విచారణ జరపాలని మోహన్ డిమాండ్ చేశారు.

రాజమహేంద్రవరంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

భారీగా పాల్గొన్న దళిత సంఘాలు, మాజీ ప్రజాప్రతినిధులు



అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

రాజమహేంద్రవరం సిటీ, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): చిత్తూరు జిల్లా కుప్పంలో ప్రారంభమై శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు వెళ్తున్న రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ఆదివారం సాయంత్రం రాజమహేంద్రవరం చేరుకుంది. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ప్రారంభమైన యాత్రకు రాజమహేంద్రవరంలో గోకవరం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎస్.కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ యాత్ర గోకవరం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి కంబాలచెరువు మీదుగా కోటిపల్లి బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు సాగింది.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ విరుద్ధమైన వర్గీకరణను ఉపసంహరించాలని, ప్రైవేట్ రంగంలో నూ, దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ యాత్రలో కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్, మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్, ఎస్సీ ఉద్యోగుల సంఘం రాష్ట్రాధ్యక్షుడు టి.అశోక్‌బాబు, ఆల్ఫ్రెడ్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి చెన్నకేశవులు దాసి వెంకట్రావు, తాళ్లూరి బాబూ రాజేంద్రప్రసాద్, కోరుకొండ చిరంజీవి, ఎలిపే వీరభద్రరావు, ఎన్.డి.ఎస్.పాల్ పాల్గొన్నారు.

నాగేశ్వరరావు కుటుంబానికి మంత్రి దుర్గేష్ పరామర్శ



కడియం, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): దుళ్ల గ్రామ బీజేపీలో మాజీ సర్పంచ్ దూడల నాగేశ్వరరావు (66) చిత్రపటం ప్రశంసనీయమని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఆదివారం ఆయన నాగేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించారు. చిత్రపటం వద్ద నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ చిట్టూరి అమ్మిరాజు, కంద రెడ్డి, తోకల శ్రీనివాసరావు, తాతపూడి బాబీ, చిక్కాల బాబులు, గుణ్ణం సునిల్ భరత్, తూము శ్రీను, వంక అబ్బు, ముమ్మిడి దేవీనాగేశ్వరరావు, చిక్కాల రాముడు, దూడల సత్తిబాబు, నరసింహమూర్తి తదితరులున్నారు.

జిల్లాలో 2 వేల మెట్రిక్ టన్నుల యూరియా

జాయింట్ కలెక్టర్ మేఘస్వరూప్


ఐనగండవారిపేటలో యూరియా బస్తాలు దింపుతున్న దృశ్యం

రాజానగరం, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): జిల్లాలో 2 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఉందని.. రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా జాయింట్ కలెక్టర్ వై.మేఘస్వరూప్ చెప్పారు. మండలంలోని నరేంద్రపురం, తూర్పుగోనగూడెం గ్రామాల్లో రైతు సేవా కేంద్రాలను జేసీ, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.మాధవరావు, ఏడీఏ డి.శ్రీనివాసరెడ్డి ఆదివారం సందర్శించారు. నరేంద్రపురం రైతు సేవా కేంద్రంలో జేసీ రైతులతో సమావేశం మయ్యారు. తూర్పుగోనగూడెంలో రైతులకు యూరియా అందించారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్‌వో తాతారావు, సర్పంచ్‌లు గణ్నా సత్యశ్రీ, తంగెళ్ల మునియ్య, ఏవో ఎ.కళ్యాణ సూర్యకుమార్, డిప్యూటీ తహశీల్దార్ రాజు పాల్గొన్నారు. యూరియా రైతులకు అందిస్తున్నామన్నారు. అయితే కొన్ని సొసైటీల్లో యూరియా పెద్దగా అవసరం ఉండదని, దాని దృష్టిలో ఉంచుకుని సొసైటీకి 20 మెట్రిక్ టన్నులు(450 బస్తాలు)చొప్పున అందిస్తున్నామన్నారు. సొసైటీలకు 190 మెట్రిక్ టన్నులు, సీతానగరంలోని గ్రోమోర్ రిటైల్ సెంటర్‌కు 20 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందన్నారు. పంట నమోదు చేసిన రైతులకు ఎక్కువ ప్రాధాన్యమిచ్చి ఒకటి నుంచి రెండు బస్తాలను అందిస్తున్నామన్నారు. కొన్ని సొసైటీల వద్ద యూరియా అందని రైతులకు టోకెన్లు ఇచ్చారని, వారికి ప్రథమ ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ముందుగా సొసైటీలకు అందుతుందని, రెండు రోజుల్లో రైతులకు అందిస్తామని వ్యవసాయాధికారి పేర్కొన్నారు.

సీతానగరంలో 210 మెట్రిక్ టన్నులు

సీతానగరం, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): మండలానికి 210 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని వ్యవసాయాధికారి గౌరీదేవి తెలిపారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 14 సొసైటీల ద్వారా

గణనాథుడికి ఘన వీడ్కోలు

అనపర్తిలో గణేశ్ శోభాయాత్ర


అనపర్తిలో వినాయకుడిని ఊరేగిస్తున్న దృశ్యం

అనపర్తి, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): అనపర్తిలోని పలు మండపాలలో పూజలందుకున్న గణనాథులకు రెండో రోజైన ఆదివారం శోభాయాత్రలు నిర్వహించి నిమజ్జనాలు చేశారు. స్థానిక కుమ్మరి వీధిలో నెలకొల్పిన వినాయకుడి శోభాయాత్ర నిర్వహించారు.స్వామి వారిని పుర వీధుల్లో ఊరేగించగా భక్తుల నీరాజనాలు పలికారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నడుమ యాత్రను జరిపి స్థానిక ఎర్రకాలువలో నిమజ్జనం చేశారు. స్థానిక శేషగిరిరావుపేటలో బుజ్జి గణపతికి సమర్పించిన లడ్డూ ప్రసాదానికి వేలం నిర్వహించగా గ్రామానికి చెందిన నీహెచ్ జ్యోతి 10 కిలోల లడ్డూను రూ.8100కు దక్కించుకుంది. మరో 2 కిలోల లడ్డూను లాటరీలో గెలుచుకుంది. అలాగే పాతఫరిలోని హాస్టల్ వీధిలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద ఉంచిన 15 కిలోల లడ్డూ ప్రసాదాన్ని లాటరీలో గెలుచుకుంది. దీంతో మూడు లడ్డూలను ఆమె బంధువులు, స్నేహితులకు పంచారు.

కోరుకొండ: మండలంలోని వశ్చిమ గోనగూడెంలో శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో వినితి నందర్భంగా ఏర్పాటు చేసిన లడ్డూ వేలం నిర్వహించారు.బంజూపల్లికి చెందిన యెజ్జు ఉమాపార్వతీశం గరిత దంపతులు రూ.7300కు దక్కించుకున్నారు. కార్యక్రమంలో కమిటీ పెద్దలు బొమ్మల గంగరాజు, బొమ్మల వీరబాబు, కృష్ణ, మామిడిపల్లి అంజిబాబు, మామిడిపల్లి గోవిందు, సతీష్, నాగు పాల్గొన్నారు.


కోరుకొండలో లడ్డూను వేలంలో దక్కించుకున్న ఉమాపార్వతీశం

కారుణ్య నియామకాల్లో జాప్యమెందుకో!

ఎస్టీయూ రాష్ట్రాధ్యక్షుడు సాయిశ్రీనివాస్


సమావేశంలో మాట్లాడుతున్న సాయి శ్రీనివాస్

రాజానగరం, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): కారుణ్య నియామకాల్లో జాప్యం వలన చనిపోయిన ఉపాధ్యాయుల వారసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సత్వరం కారుణ్య నియామకాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఎస్టీయూ ఉభయ గోదావరి జిల్లాల సమావేశం రాజానగరంలోని గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయంలోని సమావేశ భవనంలో ఆదివారం జరిగింది. రాష్ట్ర సంయుక్త అధ్యక్షుడు ఎన్.శివప్రసాద్ అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో సాయి శ్రీనివాస్, రఘునాథరెడ్డి మాట్లాడుతూ కోవిడ్ సమయంలో మరణించిన ఉపాధ్యాయుల వారసులకు ఇంతవరకు కారుణ్య నియామకాలు చేపట్టకపోవడంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. గతంలో ప్రభుత్వాలు ఇచ్చిన హామీని నెరవేర్చే ప్రయత్నం చేయలేదన్నారు. అలాగే 12వ పీఆర్సీ నియమించాలని, 30శాతం ఐఆర్ ప్రకటించాలని, ఆర్థిక బకాయిల చెల్లింపుకు రోడ్ మ్యాప్ ప్రకటించాలని కోరారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు 62 ఏళ్ల పదవీ విరమణ వయస్సు అమలు చేయాలని కోరారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ మేరకు కనీస వేతన స్కేలు అమలు చేయాలని కోరారు. ఎస్టీయూ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ పురపాలక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పోస్టులు మంజూరు చేయాలని కోరారు. 1998,2008 డీఎస్సీ, ఎంటీఎస్ ఉపాధ్యాయులకు 62 ఏళ్ల పదవీ విరమణ వయస్సు, ఉద్యోగభద్రత కల్పించాలని కోరారు. అలాగే ఏకీకృత సర్వీస్‌రూల్స్ సమస్యను పరిష్కరించాలన్నారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు కేవీ రామచంద్రరావు, వీసీ జాకబ్, నారాయణ, ప్రకాష్ రావు, ఈశ్వరరెడ్డి, జిల్లా నాయకులు డేనియల్ బాబు, లక్ష్మణరావు, దొరబాబు, వల్లంరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజానికి కృషి

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే వాసు


లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే వాసు

రాజమహేంద్రవరం సిటీ, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. ఆదివారం స్థానిక తిలక్ రోడ్‌లోని తన కార్యాలయంలో ముగ్గురు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి సాయం కింద రూ.9 లక్షలు విలువైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఒక మహిళకు వైద్యం చేయించుకునేందుకు ఎల్ఓసీ పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ ఇప్పటి వరకు నగరంలో 211 మందికి రూ.2.41 కోట్ల సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందించినట్లు చెప్పారు. ఎన్టీఆర్ వైద్యసేవలు వర్తించని పేదలకు సీఎం సహాయ నిధి నుంచి ఆదుకుంటున్నారని చెప్పారు. అలాగే స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్యసేవలు మెరుగుపరిచామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుమ్మర శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్లకు సత్కారం


వేమన, అప్పారావును సత్కరించిన కుమ్మర శాలివాహన నాయకులు

రాజమహేంద్రవరం రూరల్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర కుమ్మర శాలివాహన వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లుగా నియమితులైన నియోజకవర్గానికి చెందిన టీడీపీ నాయకులు దారిశెట్టి వేమన, పందారి అప్పారావులను కుమ్మర శాలివాహన సంఘం తరఫున ఆదివారం ఘనంగా సత్కరించారు. సంఘం నాయకుడు మెరుగుమిల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వేమన, అప్పారావు మాట్లాడుతూ తమపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తామన్నారు. తమ నియామకం పట్ల సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరికు కృతజ్ఞతలు తెలిపారు. కుమ్మర కులస్థుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పేరూరి గంగాధర్, డాక్టర్ వడయార్, శ్రీకాకుళపు దుర్గాప్రసాద్, ఏడిద శ్రీనివాసరావు, కొత్తూరి దుర్గారావు, పెదవడ బుజ్జి, టీవీ రావు, పి.పెద్దిరాజు, దేవగుప్తాపు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

నాటక రంగానికి పూర్వ వైభవం తీసుకురావాలి


గంగాభవానిని సత్కరిస్తున్న సత్తిబాబు

రాజమహేంద్రవరం కల్చరల్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): నాటక రంగం పూర్వ వైభవానికి అందరూ కృషి చేయాలని ఏపీ శెట్టిబలిజ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు అన్నారు. ఏపీ నాటక అకాడమీకి నూతన డైరెక్టర్‌గా నియమితులైన చెల్లుబోయిన గంగాదేవి(పి.గన్నవరం) ఆదివారం స్థానిక వెంకటేశ్వరనగర్‌లోని ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ కార్యాలయంలో అభినందన సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ పుట్టుకకు మూలమైన సజీవ కళ నాటక రంగమని, దానిని పరిరక్షించాలన్నారు. ఆనాడు జీవన విలువలతోప్రజా చైతన్యాన్ని పెంపొందించిన గొప్ప గొప్ప నాటకాలను మళ్లీ ప్రదర్శించాలని కోరారు. నాటక అకాడమీ చైర్మన్‌గా నియమితులైన గుమ్మడి గోపాలకృష్ణ నేతృత్వంలో నాటక రంగం పూర్వ వైభవం సంతరించుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో పి.గన్నవరం మైనస్ ఎంపీపీ చెల్లుబోయిన వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు గుత్తుల రాముకృష్ణ, చీకట్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గోదావరి మాతకు మహా నీరాజనం

కొవ్వూరు, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో అఖండ గోదావరి మాతకు మహా నీరాజనం ఆదివారం గోదావరి నీరాజన సమితి అధ్యక్షుడు కలిగొట్ల కృష్ణారావు ఆధ్వర్యంలో ఆదివారం ప్రదోషకాలంలో క్షేత్రంలోని ప్రధాన స్నానఘట్టంలో గోదావరి మాతకు అష్టోత్తర శత కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల హారతులతో మహా నీరాజనం అందించారు.

నగరంలో చెస్ పోటీలు

రాజమహేంద్రవరం కల్చరల్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): చదరంగం జిల్లా సంఘం ఆధ్వర్యంలో స్థానిక టౌన్ హాల్‌లో ఆదివారం ర్యాపిడ్ అండ్ బ్లిట్జ్ చెస్ పోటీలు నిర్వహించారు. ర్యాపిడ్‌లో కె.సీతాసాగర్, సిహెచ్ అనన్య, బ్లిట్జ్‌లో మజ్జి రామ్‌చరణ్ తేజ, కె.సీతాసాగర్ విజేతలుగా నిలిచారు. వీరు ఈ నెల 13, 14 తేదీల్లో నంద్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో మన జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహిస్తారని, సంఘం కార్యదర్శి జె.రవికుమార్ తెలిపారు. విజేతలకు ఆటల వీర్రాజు, వీటీవీ సుబ్బారావు, కె.అంజనేయులు, జీవీ కుమార్, పి.హరిప్రసాద్, జి.హేమచంద్ర మౌళి బహుమతులు అందజేశారు.

రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్‌సిటీ అధ్యక్షుడిగా వికాస్

రాజమహేంద్రవరం అర్బన్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ నూతన అధ్యక్షుడిగా పీవీ వికాస్, కార్యదర్శిగా పణీంద్ర ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం జరిగిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ అధ్యక్షుడు లంకలపల్లి శ్రీనివాస్ నూతన అధ్యక్ష, కార్యదర్శులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వికాస్ క్లబ్ చేపట్టనున్న సేవా కార్యక్రమాలను వివరించారు.కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఐకాన్స్ అధ్యక్షుడు ఎం.వెంకన్నబాబు, సుంకర నాగేంద్రకిషోర్, దేవేందర్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

సీతానగరం, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): తమ 21 ఏళ్ల కుమార్తె కనిపించడం లేదని సీతానగరం పరిధి లంకూరుకు చెందిన నాగే చలమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్ఐ రామకుమార్ వివరాల ప్రకారం.. చిలకమ్మ ఆదివారం తెల్లవారుజామున కొంగలకు లేచి చూడగా కుమార్తె కనిపించకపోవడంతో బంధువులు, స్నేహితుల ఇళ్ల వద్ద వాకబు చేశారు. అనంతరం చిలకమ్మ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. తన కుమార్తె కనిపించడం లేదని గోపాలపురానికి చెందిన యాళ్ల మణికుమార్‌పై అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొంది.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బుద్ధ మధుర పౌర్ణమి

రాజమహేంద్రవరం, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): మధుర పౌర్ణమి సందర్భంగా మండలంలోని తాడితోటలో బుద్ధ బౌద్ధ దర్శ విజయ విహార్ వద్ద వ్యవస్థాపకుడు కస్తూరి విజయావేదిరి ఆధ్వర్యంలో బుద్ధుడు, అంబేద్కర్ విగ్రహాలకు ఆదివారం పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా విజయవాదిరి మాట్లాడుతూ బుద్ధుడి బోధనలు ఆచరణీయమని చెప్పారు.

జిల్లా పెన్షనర్ల నూతన కార్యవర్గం ఎన్నిక


నూతనంగా ఎన్నికైన పెన్షనర్ల సంఘం కార్యవర్గం

రాజమహేంద్రవరం కల్చరల్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఎన్నికైంది. మాడిశ్ల కాలపరిమితితో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం స్థానిక ఎన్జీవో హోమ్‌లో ఆదివారం జరిగింది. అధ్యక్షుడిగా కేజేకే మూర్తి, జనరల్ సెక్రటరీగా కెల్విన్ రెడ్డి, కోశాధికారిగా పామర్తి గోపాలరావు, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎండీ అక్బర్, ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్‌గా సిహెచ్ జార్జిలతో కూడిన నూతన కార్యవర్గం, జిల్లాలోని వివిధ యూనిట్ల నుంచి ఎన్నికైన ఉపాధ్యక్షులు, జాయింట్ సెక్రటరీలు ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా వ్యాప్తంగా పలు జిల్లాల నుండి సభ్యులు హాజరయ్యారు.అనంతరం నూతన కార్యవర్గాన్ని పూలమాలలతో అభినందించారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

బిక్కవోలు, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): బిక్కవోలుకు చెందిన కుంచే రవికుమార్ భార్య సోని కోపంతో పుట్టింటి మండపేట వెళ్లిపోయింది. మూడు నెలలైనా తిరిగి కాపురానికి రాకపోవడంతో ఆదివారం సాయంత్రం రవికుమార్ గ్రామంలోని సామర్లకోట కాలువపై వున్న పాత వంతెన నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే అతను కాలువలో పడకుండా పక్కనున్న చెట్టు కొమ్మలో ఇరుక్కుపోవడంతో విషయం తెలుసుకున్న ఎస్ఐ రవిచంద్రకుమార్ అతన్ని సురక్షితంగా పైకి తీసుకువచ్చారు. దీంతో స్థానికులు ఎస్ఐను అభినందించారు.

గెల్లా కేశవకు సర్వేపల్లి రాధాకృష్ణ అవార్డు

కొవ్వూరు, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): కొవ్వూరు పట్టణానికి చెందిన జడీజీ ఎడ్యుకేషనల్ సెల్త్ కేర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గెల్లా కేశవను డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ అవార్డుతో సత్కరించారు. పాన్ ఇండియా సంస్థ ఆదివారం రాజమహేంద్రవరంలోని ప్రభుస్వామి రౌండ్ పార్క్ దర్వకార కమ్యూనిటీ హాలులో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి, జిల్లా విద్యా శాఖాధికారి కె.వాసుదేవరావు, డిప్యూటీ కలెక్టర్ ఎంవీవీ సత్యనారాయణల చేతుల మీదుగా గెల్లా కేశవను సర్వేపల్లి రాధాకృష్ణన్ ఇన్స్పిరేషనల్ అవార్డుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీవీఎస్ కృష్ణకుమార్, చిలుకూరి శ్రీనివాసరావు, సముద్రాల గురుప్రసాద్, గుంతం స్వామి, పాన్ ఇండియా సోషియో కల్చరల్ అసోసియేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సినిమా గైడ్

(రాజమహేంద్రవరం)

శ్యామల	: ఘాటీ
సూర్యమినీ	: ది కంజ్యూరింగ్
సూర్యప్యాలెస్	: ఘాటీ
స్వామి	: కూలీ
అనుశ్రీ(సాయికృష్ణ)	: మదరాసి
శివజ్యోతి	: ది బెంగాల్ ఫైల్స్
రాజా	: మదరాసి
ఊర్వశి	: లిటిల్ హార్ట్స్
మేనక	: ది కంజ్యూరింగ్
రంభ	: మహావతార్ నరసింహ
అప్సర	: కొత్తలోక
అశోక	: మదరాసి
వీఎస్ మహల్(నవరంగ్)	: ఘాటీ
మురళీకృష్ణ(ధవళేశ్వరం)	: ఘాటీ, మదరాసి
వెంకటసూర్య(కడియం)	: మదరాసి, ఘాటీ
సత్యగౌరి (అనపర్తి)	: మదరాసి
సూర్యశ్రీ (అనపర్తి)	: ఘాటీ
ఫార్చ్యూన్ సినిమాస్(రాజానగరం)	: మదరాసి, కొత్తలోక
రామకృష్ణ(కోరుకొండ)	: మహావతార్ నరసింహ
గీతాసినిమాస్(సీతానగరం)	: మహావతార్ నరసింహ
శ్రీనివాస (గోకవరం)	: ఘాటీ
టీడీ సినీ మ్యాక్స్ (గోకవరం)	: మదరాసి
లలితామహల్(రంపచోడవరం)	: మహావతార్ నరసింహ
నవయుగ(బుంతూరు)	: హరిహర వీరమల్లు



నిడదవోలు కోట సత్తెమ్మ ఆలయ రాజగోపురం

దేవుళ్లకు..సెలవొచ్చింది!

నిడదవోలు, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : దేవుళ్లకు సెలవొచ్చింది. ఆదివారం రాత్రి చంద్రగ్రహణం కారణంగా జిల్లా వ్యాప్తంగా ఆలయాలను మూసివేశారు. నిడదవోలు కోటసత్తెమ్మ, బిక్కవోలు లక్ష్మీ గణపతి, త్రిలింగక్షేత్రం, రాజమహేంద్రవరంలోని ఆలయాలు మూతపడ్డాయి. ఆదివారం సాయంత్రం 4 గంటల నుంచే జిల్లాలోని ఆలయాల తలుపులకు తాళాలు వేశారు. తిరిగి 8వ తేదీ సోమవారం సంప్రోక్షణ అనంతరం ఆల యా లు తెరుచుకోనున్నాయి.కోట సత్తెమ్మ ఆల యంలో ఉదయం 8 గంటల నుంచి అమ్మ వారిని భక్తులు దర్శించు కోవచ్చునని ఈవో వి.హరి సూర్య ప్రకాష్ తెలిపారు.

ఉంటామయ్యా..గణేశా!



భక్తజనం గణపయ్యకు ఘనంగా వీడుకోలు పలికారు.. 12 రోజుల పాటు గణేశుడి విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు.. ఆదివారం రాత్రి చంద్రగ్రహణం కావడంతో ఉదయం నుంచి గణపయ్యలు నిమజ్జనానికి గోదారికి తరలివచ్చారు..రాజమండ్రిలోని కుమారి ఘాట్ వద్ద బైబై గణేశా అంటూ సాగనంపారు. - ఫొటోగ్రాఫర్, రాజమహేంద్రవరం



చెత్త తింటున్న ఆవు

రోడ్డు పక్కన సేదతీరుతున్న ఆవులు

గో..వేదన!

మూగజీవమా.. నీకు దిక్కెవరమ్మా..

- జిల్లా వ్యాప్తంగా రోడ్లపైనే గోవులు
- నిరుపయోగంగా గోశాలలు
- ప్రమాదాలకు గురవుతున్న ఆవులు
- వధశాలకు తరలించడానికే వదిలేస్తున్నారు
- పెద్ద ఎత్తున సాగుతున్న అక్రమ వ్యాపారం
- పట్టని అధికారులు..దృష్టి పెట్టని కలెక్టరమ్మ

గోదావరి జిల్లా అంటే.. మూగ జీవాలను ఎంతో ప్రేమగా చూసుకుంటారు.. అటువంటి జిల్లాలో ప్రస్తుతం గోవులను చూస్తుంటే గోమాతకు ఇంతటి దుస్థితా అనేలా పరిస్థితి మారింది.. ఇటీవల దివాన్‌చెరువు జాతీయ రహదారిపై జరిగిన వరుస ప్రమాదాల్లో మూడు గోవులు మృత్యువాతపడ్డాయి. ధవళేశ్వరం వద్ద జరిగిన ప్రమాదంలో ఒక గోవు మృతిచెందింది. అయినా కనీసం చర్యలు లేవు. నేటికీ గోవులు రోడ్లపైనే తిరుగుతున్నాయి.సాంస్కృతిక రాజధానిగా పేరు గాంచిన రాజమహేంద్రవరంలో రోడ్లపై ఆక లికి అలమటిస్తూ సంచరిస్తున్నాయి. కాగితాలు, ప్లాస్టిక్ కవర్లు తిని కాలం వెళ్లదీస్తున్నాయి.. జిల్లాలో గోశాలలపై కలెక్టర్ ప్రశాంతి దృష్టి సారించి గోవులను సంరక్షించాల్సి ఉంది.

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

గోవుల ఆలనా పాలనా కరువవుతోంది.. వేలాది గోవులు ఆకలితో అలమటిస్తూ అంబా అంటూ రోడ్ల పక్కన సంచరిస్తున్నాయి.. ఎక్కడి నుంచి వస్తాయో ఎలా వస్తాయో తెలియదు.. జిల్లా వ్యాప్తంగా రాజమహేంద్రవరం, కొవ్వూరు, నిడదవోలు పట్టణాలతో పాటు ధవళేశ్వరం, అనపర్తి, దివాన్‌చెరువు, గోకవరం, నల్లజర్ల తదితర ప్రాంతాల్లోనూ రోడ్లపై గోవుల సంచారం అధికంగా ఉంటుంది. అయినా పట్టించుకునే వారే కరువవుతున్నారు. ఆలయంలో గోవులు కనిపిస్తే పూజిస్తారు. అదే గోవు రోడ్లపై కనిపించడంతో దేవతా స్వరూపం అని మరచి ఛీదరించుకుంటున్నారు..జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ గోశాలలు ఉన్నా వాటిని పట్టించుకునే వారే కరువయ్యారు. దృష్టి సారించాల్సిన పశు సంవర్ధక శాఖాధికారులు ఏం పట్టనట్టు కళ్లు మూసుకుంటున్నారు.

ఏం జరుగుతోంది!

ఆవులను అక్రమ వధకు తరలించే కేంద్రంగా జిల్లా మారుతోందనే వాదన వినవస్తోంది. గోకవరం, ద్వారపూడి తదితర చోట్ల వారాంతపు సంతలు జరుగుతుంటాయి. అక్కడికి గోవులను తీసుకొచ్చి విక్రయిస్తారు. ఒట్టిపోయిన వాటితో పాటు మామూలు వాటిని తీసుకొస్తున్నారు. ఆ సంతల్లో కొనుగోలు చేస్తున్న వాళ్లు పట్టణాలకు తరలిస్తున్నారు. గ్రామాల్లో అయితే ఒక్క కొత్త గోవు కనబడినా ఆరా తీస్తారు. దాంతో అనుపానులు తెలిసిపోతాయి. అందువల్ల రాజమహేంద్రవరం వంటి ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఒకే చోట ఎక్కువ సంఖ్యలో గోవులు ఉంటే స్థానికుల ద్వారా సమాచారం బయటకు వెళుతుందని వాటిని రోడ్లపై వదిలేస్తున్నారు. సమయం వచ్చినప్పుడు వాటి వధకు తరలిస్తున్నారు. నగరం, పట్టణాల్లోనూ వధలు జరుగుతున్నాయని ఆదివారం ఎక్కువగా ఉంటోందని చెబుతున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా పెంపుడు గోవులనే భావన కలగడం కోసం మెడలో నల్లతాళ్లు, పూసల తాళ్లు కడుతున్నారు. రోడ్లపై ఒక్క గేదె కనిపించదు, గోవులు మాత్రం పదుల సంఖ్యలో పగలూ రాత్రి తేడా లేకుండా సంచరిస్తూనే ఉంటున్నాయి.దీనికి కారణం ఏమిటో లాజిక్‌గా ఆలోచిస్తే ఇట్టే అర్థమవుతుంది.

విచ్చలవిడిగా గోవధశాలలు..

జిల్లాలో గోవధ శాలలు విచ్చలవిడిగా ఉన్నా యి. వాటిపై గతంలో దాడులు జరిగిన ఘట నలు ఉన్నాయి. రాజమహేంద్రవరం, దేవరపల్లి, ధవళేశ్వరం, నిడదవోలు, కొవ్వూరు తదితర ప్రాంతాల్లో గోవధశాలలు ఉన్నాయి. గతంలో ధవళేశ్వరంలో ఉన్న గోవధశాలపై అధికారులు దాడులు చేశారు. ఆ తరువాత ఆ కేసు ఏమైందో తెలియదు. దేవరపల్లిలోనూ ఇదే పరి స్థితి ఉంది. జిల్లా వ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో గోవధశాలలు వెలి శాయి.అధికారుల అలక్ష్యంతో పలువురు ఉపాధి మార్గంగా ఎంచుకుంటున్నారు.



రాజమహేంద్రవరంలో గాయాలపాలైన ఆవు

రాజమండ్రి తూర్పు రైల్వే స్టేషన్ రోడ్‌లో అర్ధరాత్రి రోడ్డుకు అడ్డంగా ఉన్న ఆవులు

ప్రమాదాల బారిన..

రాజమహేంద్రవరం, గోకవరం, నిడదవోలు, కొవ్వూరు, రాజానగరం, అనపర్తి, నల్లజర్ల ప్రాంతం ఏదైనా రోడ్లపై గోవుల్లేని ఊరు లేదంటే అతిశయోక్తికాదేమో..గోవులు రోడ్లపై సంచరిస్తూ వాహనదారులకు ఇబ్బందిగా పరిణమిస్తున్నాయి. గోవులను తప్పించే క్రమంలో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. హైవేపైకి వెళుతున్న గోవులను లారీల వంటి వాహనాలు ఢీకొట్టడంతో మృత్యువాత పడుతున్నాయి. ఇటీవల దివాన్‌చెరువు - లాలా చెరువు మధ్య జాతీయ రహదారిపై మూడు గోవులు ఆ విధంగా విగత జీవులయ్యాయి. ఐఎల్‌టీడీ సమీపంలోని వాటర్ వర్క్స్ సమీపంలో కూడా ఒక ఆవు మరణించింది.గోకవరంలో గోవులు రోడ్లపై ఎప్పుడూ కనబడుతూనే ఉంటాయి. రోజూ ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి.

ఆవూ.. సంరక్షణ కరువు

గోవులను ఇష్టానుసారం రోడ్లపై వదిలేస్తు న్నారు. జంతు సంరక్షణ చట్టాలు ఉన్నప్పటికీ ఆ మూగజీవాలకు అక్కరకు రావడం లేదు. ప్రభు త్వ గోశాల ఉన్నా.. నిధులు ఉన్నా.. గోశాలలపై ఆదాయం సమకూరుతున్నా రోడ్లపై సంచరి స్తున్న గోవులను పట్టించుకునే నాథులే కరువయ్యారు.గతంలో నగర పాలక సంస్థ, పోలీసులు సమన్వయంతో చర్యలు తీసుకున్నారు. పోలీ సు లు యజమానులపై కేసులు నమోదు చేసే వారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రైవేటు సంస్థలు గోశాలలు నిర్వహించేవి. కార్పొరేషన్ గోశాల ఏమైందో తెలియదు. దీంతో రోడ్లపై గోవులు జనాలకు ఇబ్బందిగా పరిణమించాయి. రోడ్లపై గోవులు వదలడం, సంరక్షణ చూడక పోవడం నేరమని కొద్ది రోజుల క్రితం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత సైతం హెచ్చరించడం గమ నార్హం. అయినా యంత్రాంగంలో చలనం లేదు. ఇకనైనా జిల్లా కలెక్టర్ ప్రశాంతి గోవేదనపై దృష్టి సారించాల్సి ఉంది.



భానుడి దెబ్బకు జనం విలవిల

భానుడి..భగపగ!

- కానరాని వరుణుడు
- మండుతున్న ఎండలు
- 10వ తేదీ వరకూ మంటలే
- మళ్లీ 12 నుంచి 18 వరకు
- వాతావరణ శాఖ హెచ్చరిక

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

ఎండలు మండిపోతున్నాయి. వేసవిని తలపిస్తున్నాయి. వర్షాకాలంలో వానలు పడి.. చల్లగా ఉండాల్సిన వాతావరణం వేడెక్కిపోతోంది.ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఒక పక్క అల్పపీడన ప్రభావంతో వర్షాలు పడతాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేస్తున్నా.. చినుకు జాడ కానరావడం లేదు. మరో వైపు సూర్యుడు మాత్రం తన ప్రతాపం చూపుతున్నాడు. ఇలాంటి సమయంలో బయటకు రావాలంటేనే జనం బెంబేలెత్తిపోతున్నారు. ఏసీ ఉంటే తప్ప గదిలో ఉండలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. ఉదయం 10 గంటల్లోపే జనం బయట పనులన్నీ పూర్తి చేసుకుని ఇంటి దారిపడుతున్నారు. అత్యవర పనులకు బయటకు వచ్చేవారు పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రస్తుత వాతావరణం వేసవిని తలపించేలా ఉందని..అధిక ఉష్ణోగ్రతలతో అల్లాడిపోతున్నామని జిల్లా వాసులు అంటున్నారు.శుక్ర, శనివారాల్లో వాతావరణం మేఘావృతమై ఉంటుందని ఊహించినా..అందుకు విరుద్ధంగానే పరిస్థితులున్నాయి. ఆదివారం ఉష్ణోగ్రతలు మరింత పెరిగాయి.

పదో తేదీ వరకు నిప్పుల కొలిమే..

ఈ నెల పదో తేదీ వరకు వర్షాలు పడతాయని చెప్పిన వాతావరణశాఖ.. మరో పిడుగులాంటి వార్తను వినిపించింది.ఈ నెల పదో తేదీ వరకు వాతావరణం నిప్పుల కొలిమిని తలపిస్తుందని అంటున్నారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఈ నెల 12 నుంచి 18వ తేదీ మధ్యలో ఎండలు మరింత ముదురుతాయని చెబుతున్నారు. వాస్తవానికి ఉష్ణోగ్రత సాధారణంగా 30 డిగ్రీలలోపు మాత్రమే ఉంటోంది. కానీ రెండు రోజులుగా 30 నుంచి 35 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అసలే వాతావరణ మార్పులతో ప్రజలు పలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. జ్వరాల బారిన పడుతున్నారు. వర్షాలు పడాల్సిన సమయంలో తిరిగి ఎండలు విజృంభించడంతో ప్రజలు అల్లాడుతున్నారు. సమ్మర్ సీజన్ 2.0ను తలపించేలా ఉన్న ఈ పరిస్థితుల్లో ప్రజలు ఎండలబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు.

సచివాలయ ఉద్యోగుల అడహక్ కమిటీ ఏర్పాటు

రాజమహేంద్రవరం కల్చరల్, సెప్టెంబర్ 7(ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లాలోని సచివాలయ ఉద్యోగులు జిల్లా అడహక్ కమిటీని ఏర్పాటు చేశారు. రాజమ హేంద్రవరం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా వరసల రాందాస్, కన్వీనర్‌గా కోనాల శుభాకర్, కోచైర్మన్‌గా షేక్ గౌసియా బేగం, కోకన్వీనర్‌గా బాల రజని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గౌరవ చైర్మన్‌గా పి.గిరిప్రసాద్‌ను ఎన్నుకున్నారు.



రేషన్ షాపులకు ఈ పోస్ మిషన్లు

- ఈపోస్ మిషన్లు మార్పు
- జిల్లాలో 2,857 డిపోలు
- త్వరలోనే కొత్త మిషన్లు

సామర్లకోట, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : రేషన్ అక్రమాలను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. దీనిలో భాగంగా ఇటీవల రేషన్ కార్డులను స్మార్ట్‌గా చేసిన ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. రేషన్ డిపోల్లో ఇప్పటి వరకూ ఉన్న ఈ-పోస్ మిషన్లను ప్రభుత్వం మార్చుతోంది. కొత్త వాటిని అందించనుంది. అప్‌డేట్ వెర్షన్‌లతో కూడిన నూతన ఈ-పోస్ మిషన్లతో అక్టోబరు నెల రేషన్ సరుకులను పంపిణీ చేయనున్నారు. ఇప్పటికే కొత్త మిషన్ల వినియోగంపై డీలర్లకు అవగాహన కల్పిస్తున్నారు. రేషన్ డిపోల్లో అక్రమాలను అరికట్టాలనే ఉద్దేశంతో 2015లో అప్పటి టీడీపీ ప్రభుత్వం ఈ-పోస్ మిషన్లను తీసుకొచ్చింది. జీఎల్ 11 మోడల్‌కు చెందిన మిషన్లను అప్పట్లో అందించింది. పదేళ్ల తర్వాత వీటిని మార్చుతూ తిరిగి తెలుగుదేశం ప్రభుత్వంలోనే నూతన ఈ-పోస్ మిషన్లను మార్పులు చేస్తుండడం విశేషం. వీటికి 5జీ సపోర్టు ఉంటుంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 2,857 రేషన్ డిపోలున్నాయి. ఇవి జిల్లాల వారీగా చూస్తే కాకినాడ జిల్లాలో 1,060, అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 926, తూర్పుగోదావరి జిల్లాలో 871 రేషన్ దుకాణాలు ఉన్నాయి. వీటన్నింటికీ కొత్త ఈ-పోస్ మిషన్లను అందించేందుకు పౌరసరఫరాలశాఖ అన్ని సన్నాహాలు పూర్తి చేసింది.

నానో అనొద్దు!

యూరియా.. కొరత లేదయా



పశివేదలలో సొసైటీ వద్ద రైతుల సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ ప్రశాంతి

- 22,500 మెట్రిక్ టన్నులు సరఫరా
- గతేడాది 19 వేల మెట్రిక్ టన్నులు
- పెంచినా సరిపోలేదని ఆందోళన
- కొరత లేదంటున్న కలెక్టర్
- నానో యూరియా వాడాలని సూచన
- రైతుల చెంతకు అధికారులు

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

యూరియాపై రకరకాల వాదనలు వినిపిస్తున్నాయి..కొరత ఉందని రైతులు అంటుంటే.. అదేం లేదని అధికారులు అంటున్నారు.. అలాగని సరఫరా చూస్తుంటే అతీగతీలేకుండా ఉంది. జిల్లాలో 73 వేల హెక్టార్లలో వరిసాగు చేస్తున్నారు. ప్రస్తుతం పంట ఏపుగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో రైతులు యూరియాకు ఎగబడుతున్నారు. అనేక చోట్ల క్యూలు కడుతున్నారు. కానీ అధికారులు మాత్రం యూరియా కొరత లేదని, రైతులు అనవసరంగా కంగారు పడుతున్నారని చెబుతున్నారు. గత సీజన్‌లో సెప్టెంబరు నాటికి 19 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేస్తే ఈ ఏడాది ఇప్ప టికే 22,500 మెట్రిక్ టన్నులు సరఫరా చేశా మని చెబుతున్నారు. కొందరు కావాలనే కొరత ఉందనే ప్రచారం చేస్తున్నారని అంటున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ పి.ప్రశాంతి, ఇతర అధికారులు కొన్ని రోజులుగా రైతుల వద్దకు వెళ్లి క్షేత్ర స్థాయిలో పరిస్థితి పరిశీలిస్తున్నారు. రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. దీనిని వైసీపీ రాజకీయం చేయాలని చూస్తోంది. ఈ నెల 9వ తేదీన ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై అన్నదాత పోరు పేరిట ఆందోళన కార్యక్రమం చేయనున్నారు.

వరికి ఎరువు ఇలా వాడాలి

అధికారుల కథనం ప్రకారం..వరికి నాట్లు వేసే సమయంలో ఎకరాకు యూరియా 25 కేజీలు, డీఏపీ 50 కేజీలు, పొటాష్ 15 కేజీలు వాడాలి.మొత్తం పంట కాలం 150 రోజులు. నాటిన తర్వాత 25 రోజులకు 25 నుంచి 30 కిలోల యూరియా వాడాలి. చిరుపొట్ట దశ అంటే 45 నుంచి 55 రోజులకు 30 కేజీల యూరియా, 20 కేజీల పొటాష్ వాడాలి. రైతులు మొదటి దశలో 30 కేజీలు, రెండో దశలో 45 కేజీలు, మూడో దశలో 45 కేజీలు యూరియా వాడేస్తున్నారు.ఇక్కడ బస్తా అంటే 45 కేజీలు.అంటే సుమారు 3 బస్తాల యూరియా వినియోగిస్తున్నారు.ఇది తప్పుడు విధానమని జిల్లా వ్యవసాయాధికారి ఎస్.మాధవరావు చెబుతున్నారు. యూరియా ఎక్కువగా వినియోగిస్తే నేల చౌడు బారిపోతోంది. ఎక్కువ నీరున్నప్పుడు వేయడం వల్ల అది నీటిలో కలిసిపోతుంది. నీరు ఆవిరైపోవడంతో చాలా ఎరువు వృథా అవుతోంది. చౌకగా వస్తుందనే ఉద్దేశంతోనే యూరియా ఎక్కువ వాడుతున్నారని చెబుతున్నారు. వాస్తవానికి యూరియా బస్తా రూ.2300 కానీ సబ్సిడీపై ప్రభుత్వం కేవలం రూ.266.5కే ఇస్తుంది. దీని వల్ల కేవలం ఎకరానికి 75 కేజీల నుంచి 90 కేజీల యూరియా వాడితే సరిపోయేది. కానీ ఏకంగా 150 కేజీల నుంచి 200 కేజీల వరకూ వాడేస్తున్నారని ఆయన చెబుతున్నారు.

నానో యూరియాతో సత్ఫలితాలు

ప్రస్తుత పరిస్థితులను బట్టి నానో యూ రియా వాడడమే మంచిదని అధికారులు చెబుతున్నారు. కోరుకొండ, సీతానగరం మండ లాల్లో కొంతమంది ఇప్పటికే నానో యూరియా వాడకం మొదలెట్టారు.నానో యూరియా ద్రవ రూపంలో ఉంటుంది. ఎకరాకు అర లీటరు పిచికారీ చేస్తే సరిపోతుంది. అర లీటరు నానో యూరియా ఖరీదు రూ. 225 మాత్రమే. ఇది రెండు సార్లు పిచికారీ చేస్తే సరిపోతుంది.నాట్లు సమయంలో మాత్రం యూరియా వేయాలి.నానో యూరియా ఆకుల ద్వారా మాత్రమే పనిచేస్తుంది. నాట్లు వేసిన తర్వాత 25 రోజులకోసారి, 45 రోజులకు మరోసారి పిచికారీ చేయాలి. నానో యూరియాలో పురు గుమందు కలిపి పిచికారీ చేయవచ్చు.



రాజానగరం మండలం నరేంద్రపురంలో రికార్డులు తనిఖీ చేస్తున్న జేసీ మేఘస్వరూప్

సమస్యలుంటే డయల్ 89779 35611

కొవ్వూరు, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): అవసరం మేరకే యూరియా వినియోగించాలని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. కొవ్వూరు మండలం పశివేదల సొసైటీలో ఆదివారం యూరియా వాడకంపై రైతులతో ముఖాముఖి నిర్వహించారు. జిల్లాలో యూరియా కొరత లేదని.. రైతులందరికి అందజేస్తామన్నారు. నానో యూరియా కూడా అందుబాటులో ఉందన్నారు. ఖరీఫ్‌లో ఇప్పటివరకు 21,500 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా చేశామన్నారు. గతేడాది ఈ సీజన్‌లో 19 వేల మెట్రిక్ టన్నులు విక్రయించామన్నారు. రైతులకు ఏమైనా ఇబ్బందులుంటే 89779 35611 నెంబరులో సంప్రదించాలన్నారు. అక్టోబరు చివరి వరకు యూరియా సరఫరా జరుగుతుందన్నారు. వ్యవసాయేతర అవసరాలకు యూరియా వాడకుండా అధికారులు తనిఖీలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాణిసుస్మిత, జిల్లా సహకార అధికారి వెంకటరమణ, సొసైటీ అధ్యక్షుడు గారపాటి రామచంద్రరావు,రైతులు బేతిన నారాయణ, గారపాటి శ్రీనివాసరావు, తహశీల్దార్ ఎం.దుర్గాప్రసాద్, ఏవోలు సిహెచ్.శ్రీనివాసరావు, ఎ.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరు

• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం



దేవరపల్లిలో గుంపులుగా స్వైరవిహారం చేస్తున్న కుక్కలు



చర్మవ్యాధితో ఉన్న కుక్క

దేవరపల్లిలో కుక్కల స్వైరవిహారం

● భయపడుతున్న ప్రజలు

● వింత వైరస్, చర్మ వ్యాధులతో సంచరిస్తున్న కుక్కలు

● పట్టించుకోని అధికారులు

దేవరపల్లి, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): దేవరపల్లి మండలంలో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ స్వైరవిహారం చేస్తూ ప్రజలను కరుస్తున్నాయి. వీటిలో చాలా కుక్కలకు వింత వైరస్, చర్మవ్యాధులతో ఉండటం, పిచ్చి కుక్కలు కూడా ఉండటంతో మండలంలోని ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మండలంలో మూడు పీహెచ్‌సీల పరిధిలో ఐదు నెలల్లో 570మంది కుక్కకాటుకు గురయ్యారు. మండలంలోని దేవరపల్లి, యాదవోలు, గౌరీపట్నం మూడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలోని 570 మందికి కుక్కలు కరవడంతో డాగ్‌బైట్ కేసులు నమోదయ్యాయి. దేవరపల్లి పీహెచ్‌సీ పరిధిలో 288, గౌరీపట్నం 150, యాదవోలులో 160మంది డాగ్‌బైట్ కేసులు నమోదయ్యాయి. కుక్కలు విపరీతంగా పెరిగిపోవడంతో ప్రధాన కూడళ్లలో పాఠశాలల సమీపంలో, బస్టాండ్ల వద్ద కుక్కలు గుంపులుగుంపులుగా విహరిస్తూ ప్రజలను కరుస్తున్నాయి. దేవరపల్లిలో వింతవైరస్, చర్మవ్యాధులతో కుక్కలు కనిపిస్తున్నాయి. ప్రజలు కుక్కలను చూసి బెంబేలెత్తిపోతున్నారు. దేవరపల్లిలో రెండు రోజుల క్రితం నిమ్మలపాడు వీధిలో విద్యార్థి ఇంటికి వెళ్తుండగా కుక్కలు వెంటపడి కరిచాయని ప్రత్యక్ష సాక్షి పంచాయతీవార్డు సభ్యుడు కరుటూరి వెంకటేశ్వరరావు తెలిపారు. వీధికుక్కలను పూర్తిగా నిర్మూలించాలని వాటిని పట్టుకుని అటవీప్రాంతాలకు తరలించాలని అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కానూరు- ఉసులుమర్రు ఆర్‌అండ్‌బీ రోడ్డుకు మహర్దశ



కానూరు - ఉసులుమర్రు మధ్య గోతులు పూడ్చిన రోడ్డు

● సుమారు రూ.3కోట్లు నిధులు మంజూరు

పెరవలి, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): గత సంవత్సర కాలంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్న వాహనదారులకు తీపి కబురు అందింది. కానూరు-ఉసులుమర్రు ఆర్‌అండ్‌బీ రహదారి గత ప్రభుత్వ హయాంలోనే పెద్దపెద్ద గోతులుపడి మరమ్మ తులకు నోచుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఆవిధంగా గోతులుపడిన రోడ్లన్నింటికీ చాలావరకు మరమ్మతులు చేశారు. కానూరు-ఉసులుమర్రు మధ్య రెండుకిలోమీటర్ల రహదారి మరమ్మతులు చేయడం కుదర దని ఇక్కడ రోడ్డు తరచూ గోతులుపడటం వల్ల వాహనదారులకు ఇబ్బంది కలుగుతు ందని అందువల్ల ఈ రెండు కిలోమీటర్ల మేర సిమ్మెంటు రోడ్డు వేయాలని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆయన ఈ రోడ్డును సిమ్మెంటు రోడ్డు వేయాలని ప్రతిపాదనలు తయారు చేయించి సంబంధిత శాఖలకు పంపి ఆమోదం పొందేలా చేశారు. ఈ రో డ్డుపై ఉన్న గోతులను ఇప్పటికే కొంతవర కు పూడ్చి తాత్కాలిక మరమ్మతు పనులు చేశారు. సుమారు రూ.3కోట్లు నిధులు రహదారి నిర్మాణానికి మంజూరయ్యాయని ప్రస్తుతం వర్షాకాల పరిస్థితులవల్ల పనులు ప్రారంభం కావడానికి ఆలస్యం అవుతుందని తొందరలోనే పనులు పూర్తి చేస్తామని ఇటీవల ఒక ప్రకటనలో మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు ఈరోడ్డుకు మోక్షం కలుగుతుందని ఆనంద వ్యక్తం చేశారు.



కేశవను డా.సర్వేపల్లి రాధాకృష్ణ అవార్డుతో సత్కరిస్తున్న ఉండవల్లి అరుణ్‌కుమార్

గెల్లా కేశవకు సర్వేపల్లి రాధాకృష్ణ అవార్డు

కొవ్వూరు, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): కొవ్వూరు పట్టణానికి చెందిన జీకే ఎడ్యుకేషనల్ హెల్త్‌కేర్ చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ గెల్లా కేశవను డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ అవార్డుతో సత్కరించారు. పాన్ ఇండియా సంస్థ ఆదివారం రాజమహేంద్రవరం ప్రకాష్‌నగర్ రౌండ్ పార్కు ధర్మంచర కమ్యూనిటీహాలులో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి, డీఈవో కె.వాసుదేవరావు, డిప్యూటీ కలెక్టర్‌లు ఎన్‌వీవీ సత్యనారాయణలు చేతుల మీదుగా గెల్లా కేశవకు సర్వేపల్లి రాధాకృష్ణ అవార్డుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీవీఎస్ కృష్ణకుమార్, చిలుకూరి శ్రీనివాసరావు, సముద్రాల గురుప్రసాద్, గుంతం స్వామి, పాన్ ఇండియా సోషియో కల్చరల్ అసోసియేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత



సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

కొవ్వూరు, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం కొవ్వూరు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో తాళ్లపూడి మండలంలోని తాడిపూడి, తిరుగుడుమెట్ట, వేగేశ్వరపురం, తాళ్లపూడి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ. 4,05,519ల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, మద్దిపట్ల శివరామకృష్ణ, సూరపనేని చిన్ని, దాయన రామకృష్ణ, సూర్యదేవర రంజిత్, కాకర్ల సత్యేంద్ర, అన్నమరెడ్డి రమణ, అనపర్తి ప్రసాద్, కాకర్ల శ్రీను, చెన్న సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెరవలి(ఆంధ్రజ్యోతి): మండలంలో వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స చేయించుకుని సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 8న పెరవలి మంత్రి దుర్గేష్ చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేస్తారని ఎంపీడీవో ఉమా రాజ్యలక్ష్మి పద్మ తెలి పారు. పెరవలిలోని దీపికా ఫంక్షన్‌హాలులో ఈ కార్యక్రమం ఉంటుందని, లబ్ధిదారులు హాజరు కావాలని కోరారు.

ముగిసిన వినాయక చవితి ఉత్సవాలు

● బై బై గణేషా అంటూ గోదావరిలో నిమజ్జనాలు

కొవ్వూరు, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): వినయకచవితి వేడుకలు ముగిశాయి. ఆదివారం 12వ రోజు కొవ్వూరు గోష్పాదక్షేత్రంలోని శివాలయంలో వినాయక చవితి ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఆలయ అర్చకుడు మానేపల్లి శ్రీనివాసశాస్త్రి పర్యవేక్షణలో సుందర గణేష్ ఆధ్వర్యంలో ఆదివారం విశేష పూజలు నిర్వహించి, భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం వినాయకుడిని గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. కొవ్వూరుపట్టణ, మండలంలో వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను డప్పు వాయిద్యాలు కాళికా నృత్యాలు, డీజే సౌండ్ సిస్టమ్‌లతో యువకుల డ్యాన్స్‌లు, కేరింతలతో పురవీధులలో ఊరేగింపులు నిర్వహించారు. అనంతరం గోష్పాదక్షేత్రానికి చేరుకుని పోలీసుల ఆధ్వర్యంలో క్రేన్ సహాయంతో నిమజ్జనాలు చేశారు.



కొవ్వూరు గోష్పాదక్షేత్రం శివాలయంలో అన్నదానం చేస్తున్న దృశ్యం

వినాయకుడి ఊరేగింపు

చాగల్లు, సెప్టెంబరు7(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన చాగల్లులోని సంపత్ వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలు వేడుకగా ముగిశాయి. ఆదివారం ఉత్సవాలు ముగింపు సందర్భంగా భారీ ఊరేగింపు జరిగింది. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో స్వామివారిని ఉంచి పురవీధుల్లో వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈసందర్భంగా విచిత్ర వేషాలు, శక్తివేషాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చాగల్లు నెలటూరు వర్తకసంఘం అధ్యక్షుడు గ్రంధి రాంబాబు ఏర్పాట్లు సమీక్షించారు.



చాగల్లులో వినాయకుడిని బండిపై ఊరేగిస్తున్న దృశ్యం

కాల్ధరి అండర్ బ్రిడ్జి ముందు సీసీ రోడ్డు నిర్మాణం

● ట్రాఫిక్ మళ్లింపు

ఉండ్రాజవరం, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాల్ధరిలో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి నుంచి కాల్ధరి సొసైటీ వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నందున ఆదివారం సాయంత్రం నుంచి ట్రాఫిక్‌ను మళ్లించడమైనదని ఆర్‌అండ్‌బీ అధికారులు తెలిపారు. ప్రత్యామ్నాయంగా వేలివెన్ను గోస్తనీ బ్రిడ్జి పక్క నుంచి కొత్తగా వేసిన చిలకపాడు రోడ్డు ద్వారా ద్విచక్ర, స్కూలు బస్సులు, ఇతర వాహనాలు వెళ్లవచ్చని వారు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి రోడ్డునిర్మాణం పూర్తయ్యే వరకు సహకరించాల్సిందిగా ఆర్‌అండ్ బీ అధికారులు కోరారు.

శాంతి సహనంతో ప్రశాంత జీవనం

● బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధి శ్రావణి

చాగల్లు, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మనిషి సానుకూల దృక్పథంతో జీవనం సాగించాలని బ్రహ్మకుమారీస్ సంస్థ (రాజమహేంద్రవరం) ప్రతినిధి శ్రావణి అన్నారు. ఆదివారం మండలంలోని మల్లవరం శ్రీఅన్నపూర్ణ విశ్వేశ్వరస్వామి కళ్యాణ వేదిక వద్ద శ్రీవిద్య జ్యోతి ఎడ్యుకేషనల్ ట్రస్టు ఛైర్మన్ కైలాస నాగ హైమావతి (జ్యోతి) సభ్యులు కోర్పు వెంకట రాజు (అవంతి ఫీడ్స్ డీజీఎం) వారి ఆధ్వర్యంలో ఉచిత రాజయోగ శిక్షణ శిబి రం జరిగింది. ఈసందర్భంగా మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతిమనిషి ప్రశాంత జీవనం కోరుకుంటున్నారని ఒత్తిడి అధిగమించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం పాజిటివ్ ఆలోచనలో ముందుకు సాగాలన్నారు. మన రోజువారి దినచర్య మంచి పనులతో ప్రారంభిస్తే అంతా మంచే జరుగుతుందన్నారు. మన మనోబలం పెంచుకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. గ్రామసర్పంచ్ కోడూరి లక్ష్మీసుభాషిణి, అధిక సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.



మల్లవరంలో జరిగిన రాజయోగ శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధి శ్రావణి

పెద్దేవంలో మెగా వైద్య శిబిరం



రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

తాళ్లపూడి, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దేవం గ్రామంలో జీఎస్ రావు ప్రాథమిక ఉన్నత పాఠశాల లో గ్రామ సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో ఆదివారం మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేశారు. రాజమహేంద్రవరానికి చెందిన మదర్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది గ్రామానికి విచ్చేసి గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఎండీ నామా ఉషాకిరణ్ మాట్లాడుతూ ఆధునిక వైద్యసేవలు గ్రామస్థాయిలో అందరికీ అందుబాటులోకి తేవాల నే ఆలోచనతో గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈశిబిరంలో 150మంది వైద్య పరీక్షలు చేయించుకు న్నారని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తోట రామకృష్ణ, బట్టు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

రేపు అన్నదాత పోరును జయప్రదం చేయండి



నిడదవోలు వైసీపీ కార్యాలయంలో అన్నదాత పోరు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

నిడదవోలు, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): కూటమి సర్కారు రైతులకు చేస్తున్న దగాను నిరసిస్తూ రైతన్నలకు బాసటగా చేపట్టిన అన్న దాత పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసీపీ మండల అధ్యక్షుడు అయినీడి పల్లారావు అన్నారు. ఆదివారం నిడదవోలు పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో అన్నదాత పోరుపోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9వ తేది మంగళవారం ఉదయం కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంవద్ద జరిగే అన్నదాత పోరు కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో కామిశెట్టి సత్యనారాయణ, పాలా మణికిరణ్, గజ్జరపు రమేష్, సుంకవల్లి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

నేడు పొగాకు బోర్డు ఛైర్మన్ యశ్వంత్‌కుమార్ రాక

దేవరపల్లి, సెప్టెంబరు7 (ఆంధ్రజ్యోతి): దేవరపల్లి పొగాకు వేలం కేంద్రానికి కేంద్ర పొగాకు బోర్డు ఛైర్మన్ యశ్వంత్ కుమార్ సోమవారం 11గంటలకు పొగాకు బోర్డును సందర్శిస్తారని పొగాకు బోర్డు రైతుసంఘం నాయకులు కరుటూరి శ్రీనివాస్ తెలిపారు. దేవరపల్లి పొగాకు బోర్డు పరిధిలో ఉన్న పొగాకు పండించే రైతులంతా తప్పనిసరిగా రావాలని కరుటూరి శ్రీనివాస్ తెలిపారు. రైతుల సమస్యలు ఆయన దృష్టికి తీసుకు రావడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని రైతులు కోరారు.

బాలాత్రిపుర సుందరికి పౌర్ణమి పూజలు



ప్రత్యేక అలంకరణలో శ్రీబాలాత్రిపుర సుందరి అమ్మవారు



సుందరేశ్వరస్వామికి అభిషేకాలు నిర్వహిస్తున్న దృశ్యం

కొవ్వూరు, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో ఉన్న శ్రీ బాలాత్రిపుర సుందరీ సమేత సుందరేశ్వర స్వామి ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకుని విశేష పూజలు నిర్వహించారు. ఆదివారం బాలాత్రిపుర సుందరీ అమ్మవారిని చామంతి పువ్వులతో అలంకరించారు. ఆలయ అర్చకులు మానేపల్లి శ్రీనివాసరావు పర్యవేక్షణలో పండితులు మానేపల్లి సుందర గణేష్ మహిళలచే సామూహిక కుంకుమపూజలు చేయించారు. సుందరేశ్వరస్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు.

అఖండ గోదావరిమాతకు మహా నీరాజనం

కొవ్వూరు, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో అఖండ గోదావరిమాతకు మహానీరాజనం అందజేశారు. గోదావరి నీరాజన సమితి అధ్యక్షుడు కలిగొట్ల కృష్ణారావు ఆధ్వర్యంలో ఆదివారం ప్రదోషకాలంలో బాద్రపద పౌర్ణమిని పురస్కరించుకుని క్షేత్రంలోని ప్రధాన స్నానఘట్టంలో ఉన్న గోదావరిమాతకు 240వ మాసోత్సవ మహా నీరాజనంలో భాగంగా అష్టోత్తర శత కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం గోదావరిమాతకు వివిధ రకాల హారతులతో మహా నీరాజనం, దీపోత్సవం అందించారు. కార్యక్రమంలో భక్తులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

జ్ఞాన సరస్వతీ ఆలయంలో చండీహోమం



చండీహోమం నిర్వహిస్తున్న పండితులు

కొవ్వూరు, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో ఉన్న జ్ఞానసరస్వతీ మందిరంలో పౌర్ణమిని పురస్కరించుకుని చండీహోమం నిర్వహించారు. ఆదివారం ఆత్మీయ హితకారిని సమాజం, జ్ఞాన సరస్వతీ మందిర కమిటీ ఆధ్వర్యంలో గంపా కృష్ణారావు ఆర్థిక సహకారంతో హోమం జరిపిం చారు. కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఉండ్రాజవరంలో అన్నసమారాధన

ఉండ్రాజవరం, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఉండ్రాజవరంలోని చేనేత పనివారల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో లింగాల పేటలో బాలగణపతి వినాయక చవితి ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఆదివారం ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. కమిటీ నిర్వాహకులు కరెళ్ల శ్రీనివాసరావు, సోమేశ్వరరావు, పోలిశెట్టి భద్రరావు, పోతాబత్తుల ఈశ్వరరావు కార్యక్రమాలు జరిపారు.

సూపర్ సిక్స్ బహిరంగ సభా ప్రాంగణం పరిశీలన



సభావేదిక ఏర్పాట్లపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే మద్దిపాటి

గోపాలపురం, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలపై ఈనెల 10వ తేదీన అనంతపురంఅర్బన్ శ్రీనగర్‌కాలనీ సమీపంలో జరిగే సూపర్ సిక్స్ - సూపర్‌హిట్ భారీ బహిరంగ సభ ప్రాంగణ ఏర్పాట్లను ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు, అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజులు సంయుక్తంగా ఆదివారం పరిశీలించారు. ఎమ్మెల్యే మద్దిపాటి మాట్లాడు తూ సభా ఏర్పాట్లకు సంబంధించి వేదిక సభా ప్రాంగణంతోపాటు వాహనాల రాకపోకలకు సంబంధించి ట్రాఫిక్, పార్కింగ్ తదితర ఏర్పాట్లపై పర్యవేక్షించినట్లు తెలిపారు. కార్యక్రమానికి సీఎం చంద్రబాబునాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్‌కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌తో పాటు ముఖ్యనేతలు, పాల్గొంటారన్నారు. సభా నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాల్సిందిగా కమిటీతో చర్చించి నట్లు తెలిపారు.

కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో ఆలయాల మూసివేత



గ్రహణం సందర్భంగా మూసివేసిన సుందరేశ్వరస్వామి ఆలయం

కొవ్వూరు, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): సంపూర్ణ రాహుగ్రస్త చంద్రగ్రహణాన్ని పురస్కరించుకుని కొవ్వూరు గోష్పాదక్షేత్రంలోని ఆలయాలను మూసివేశారు. ఆలయ అర్చకులు మానేపల్లి సుందరగణేష్ మాట్లాడుతూ సంపూర్ణ రాహుగ్రస్త చంద్రగ్రహణం ఆదివారంరాత్రి 9.56 నుంచి సోమవారం తెల్లవారుజామున 1.56 గంటల వరకు ఉంటుందన్నారు. ఈ గ్రహణాన్ని శతబిష, పూర్వాబాద్ర నక్షత్రాలు, కుంభరాశి వారు చూడరాదన్నారు. గ్రహణాన్ని పురస్కరించుకుని ఆదివారం మధ్యాహ్నం 3గంటల నుంచి సోమవారం ఉదయం 5గంటల వరకు ఆలయాన్ని మూసివేస్తున్నామన్నారు. సోమవారం ఉదయం ఆలయ సుద్ధి, గణపతి పూజ, పుణ్యాహవచనం, ఆలయ సంప్రోక్షణ, అనంతరం అభిషేకాలు, దర్శనాలకు అనుమతిస్తామన్నారు.

లారీ ఢీకొని వ్యక్తికి గాయాలు

కొవ్వూరు, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): లారీ ఢీకొని వ్యక్తి గాయపడినట్లు కొవ్వూరు రూరల్ ఎస్‌ఐ కె.శ్రీహరిరావు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొవ్వూరు మండలం గోవర్ధనగిరిమెట్టకు చెందిన బట్లు వంశీ ఆదివారం బైక్‌కు గాలి పట్టించుకోవడానికి పంగిడి బయలుదేరాడు. పంగిడి సెంటర్‌లో ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టి బైక్‌ను కొంతదూరం ఈడ్చుకుపోయింది. ఈ ప్రమాదంలో వంశీ ముఖంపై రెండు తొడలకు, కుడి బొటనవేలుకు గాయాలయ్యాయి. ఒళ్లంతా కొకు దెబ్బలు తగలడంతో చికిత్స నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి సమాచారం మేరకు వంశీ ఇచ్చిన ఫిర్యాదుపై హెడ్‌కానిస్టేబుల్ కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

'బుద్ధుని బోధనలు ఆచరణీయం'



తాడిపర్రులో బుద్ధుడు, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఉండ్రాజవరం, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తాడిపర్రు గ్రామంలో బౌద్ధధర్మ విజయవిహార్ వద్ద బుద్ధుని, అంబేడ్కర్ విగ్రహాలకు బుద్ధ మధుర పౌర్ణమి సందర్భంగా బుద్ధవిహార్ వ్యవస్థాపకుడు కరుటూరి విజయ చౌదరి ఆధ్వ ర్యంలో ఆదివారం పూలమాలలు వేశారు. విజయచౌదరి మాట్లాడుతూ బుద్ధుని 2బోధనలు ఆచరణీయమని చెప్పారు. బౌద్ధ గ్రంథాలైన త్రిపీటకాలు గురించి ఆయన బోధించారు. సొసైటీ అధ్యక్షుడు డి.బాలకృష్ణ, అక్కిన గోపాలకృష్ణమూర్తి, నందిన రమేష్, అడపా రాంబాబు, సత్యనారాయణ పాల్గొన్నారు.